నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 14-9-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:37 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

జనహితమును గోరుకొనుచు
పనివడి జరుపంగవలయు ప్రథమ చికిత్సా
దినమును మానవు లందరు
రణజన్ముల ప్రాణములను రక్షించుటకై

(సెప్టెంబర్ 14 ప్రపంచ ప్రథమ చికిత్సాదినం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

పిరాయింపు నిరోధక
పవర్ లేని చట్టం
పవర్లున్న పార్టీలకు
పరిరక్షణ చుట్టం
జల్లెడలా దాంట్లో ఎన్నో
జారిపోయే తూట్లు
ఎవరెంత మొత్తుకున్నా
ఎక్కడుండు వేట్లు

-వేల్పుల నారాయణ
9440433475

చిత్తూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం .. ఎనిమిది మంది దుర్మరణం

తిరుపతి, సెప్టెంబర్ 13 :చిత్తూరు పలమనేరు రోడ్డులోని మొగిలి ఘాటు వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 మంది మృతి చెందారు. 30 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను చిత్తూరు, పలమనేరు, బంగారు పాళ్యం ఆసుపత్రులకు తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. బంగారుపాలెం మండలం పరిధిలోని మొగిలి ఘాట్ లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

రెండు లారీల మధ్య వస్తున్న బస్సు ప్రమాదానికి గురి కావడంతో ఈ దుర్ఘటన జరిగింది. బెంగళూరు నుంచి వస్తున్న అలిపిరి డిపో బస్సు ప్రమాదానికి గురయ్యింది. కమ్మిల లోడ్డుతో వెళ్తున్న ముందు లారీ, వెనుక బస్సు, ఆ తర్వాత లారీ చిత్తూరు వైపుగా వస్తుండగా ప్రమాదం జరిగింది. వెనుక నుంచి లారీ వేగంగా వస్తూ బస్సును ఢీ కొనడంతో బస్సు కమ్మిల లారీని ఢీ కొంది. దీంతో బస్సులో ఉన్న వారికి తీవ్ర ప్రమాదం జరిగింది. ప్రమాదం కారణంగా లారీలోని ట్రాలీ, కమ్మిలు పక్కకు ఎగిరిపడ్డాయి. విషయం తెలియగానే హుటాహుటిన సంఘటన స్థలానికి పోలీసులు, స్థానికులు, 108 సిబ్బంది చేరుకున్నారు.

వేగవంతంగా సహాయక చర్యలు బంగారుపాలెం, పలమనేరు, చిత్తూరు హాస్పిటల్ కు క్షతగాత్రులను తరలించారు. ఇప్పటివరకు ఏడు మంది మృతి 30 మందికి పైగా గాయాలు అయినట్లుగా స్థానికుల సమాచారం.

పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతులు పెరిగే సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు పోలీసులు చెపుతున్నారు. ప్రమాద విషయం తెలియగానే జిల్లా కలెక్టర్ సుమిత్ర కుమార్, జిల్లా ఎస్పీ మణి కంఠ చందోలు, పూతలపట్టు ఏం ఎల్ ఏ మురళీమోహన్ హుటాహుటిన ప్రమాద స్థలానికి బయలుదేరారు.

చిత్తూరు బస్సు ప్రమాదంపై ఏపి సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. అనుకోని ప్రమాదంలో ఎనిమిది మంది మరణించడం బాధాకరం అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని.. ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాగా, చిత్తూరు జిల్లా మొగిలి ఘాట్ దగ్గర ఓ బస్సు రెండు లారీలను ఢీ కొట్టింది. ఈ ఘటనలో 8 మంది వరకూ చనిపోయినట్లు తెలుస్తోంది. 30 మంది వరకూ గాయాలైనట్లు సమాచారం. గాయపడిన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇవాళ మధ్యాహ్నం సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు. గాయపడిన వారిని దగ్గర్లోని ఆస్పత్రికి తరలించారు.

రెడ్డి ల్యాబ్స్ రూ. 5 కోట్లు, బాలకృష్ణ రూ.50 లక్షల విరాళం

-తెలంగాణ వరద బాధితుల కోసం ఇస్తున్నట్లు ప్రకటన
-తేజస్విని అభినందించిన రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 13 :వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి హీరో, హిందూపురం ఎమ్మెల్యే



నందమూరి బాలకృష్ణ 50లక్షల రూపాయల విరాళం అందించారు. బాలకృష్ణ తరపున వారి కూతురు తేజస్విని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి విరాళం చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి విరాళం అందించిన వారిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు..

ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5కోట్లు విరాళంగా అందించారు డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్ ను డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. నారాయణరెడ్డి అందజేశారు.

హద్దు మీరితే కఠిన చర్యలే - డిజిపి జితేందర్ ..

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తే ఏమాత్రం సహించబోమని డీజీపీ జితేందర్ హెచ్చరించారు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేందుకు ప్రయత్నించొద్దని హెచ్చరించారు. కాగా, లా అండ్ ఆర్డర్ విషయం లో కఠినంగా వ్యవహరించాలని డీజీపీ సిటీ పోలీస్ కమిషనర్ లకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో ఎలాంటి ఆందోళనలకు అవకాశం లేదని తేల్చి చెప్పారు. ముఖ్యంగా విద్వేషాలను రెచ్చగొట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ తెలిపారు.

చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలని పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు సహకరించాలని, తెలంగాణ పోలీసుల ప్రతిష్టను, హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడాలని డీజీపీ కోరారు.

ఎట్టి పరిస్థితుల్లో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకోవాలని డిజిపిని ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . రాజకీయ కుట్రలను ఏమాత్రం సహించేది లేదని అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. ముఖ్యంగా రెచ్చగొట్టి గొడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

జైలు నుంచి విడుదలైన అరవింద్ కేజ్రీవాల్..

న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 13 (ఎక్స్ న్యూస్ న్యూస్);: లిక్కర్ స్కాం కేసులో కొంతకాలంగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం సాయంత్రం తిహార్ జైలు నుంచి విడుదలయ్యారు. దాదాపు అయిదున్నర నెలలపాటు ఆయన జైలులో ఉన్నారు. ఎట్టకేలకు సుప్రీం కోర్టు లో శుక్రవారం ఆయనకు ఊరట లభించింది.సీబీఐ,ఈడీ కేసుల్లో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేస్తూ అత్యున్నత ధర్మాసనం తీర్పు వెలువరించింది. కేజ్రీవాల్‌కు బెయిల్ వచ్చిందనే సంబరాల నడుమ.. ఆప్ నేతలు, కార్యకర్తలు తిహార్ జైలుకు భారీగా చేరుకున్నారు. ఆయన బయటకు రాగానే పూలదండలతో స్వాగతం పలికారు. స్వీట్లు పంచుకుని, టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

సమన్ల నుంచి బెయిల్ వరకు

అక్టోబర్ 2023: మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తొలిసారి సమన్లు జారీ చేసిన ఈడీ.

నవంబర్ 2, 2023: ఈడీ సమన్లను పక్కన పెట్టి మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలిలో ర్యాలీలో పాల్గొన్న సీఎం కేజ్రీవాల్.

డిసెంబర్ 2023: ఈడీ రెండోసారి సమన్లు జారీ చేసింది.

జనవరి 2024: మూడోసారి సీఎం కేజ్రీవాల్‌కు సమన్లు జారీ

జనవరి 18, 2024: ఢిల్లీ మద్యం కుంభకోణంలో ప్రశ్నించేందుకు తమ ఎదుట హాజరుకావాలంటూ ఈడీ వరుసగా నాలుగోసారి సీఎం కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది.

ఫిబ్రవరి 02, 2024: ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఐదో సారి, ఆరవసారి జారీ చేసిన ఈడీ సమన్లను సైతం సీఎం కేజ్రీవాల్ విస్మరించారు. సమన్ల చట్టబద్ధతపై తన న్యాయవాదులతో సంప్రదింపులు జరిపారు.

మార్చి 16, 2024: సెషన్స్ కోర్టు సీఎం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసింది.

మార్చి 21, 2024: ఈడీ సమన్లు జారీ చేయడంపై బలవంతపు చర్యల నుంచి రక్షణ కోసం కేజ్రీవాల్.. ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది.

మార్చి 21, 2024: ఇదే అంశంపై సీఎం కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

మార్చి 21, 2024: తొమ్మిది సమన్లకు సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించలేదన్న ఈడీ. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది.

మే 10, 2024: లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారానికి అనుమతి ఇస్తూ.. సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 1వ తేదీ తిరిగి తిహార్ జైల్లో లొంగిపోవాలని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు.

జూన్1, 2024: మధ్యంతర బెయిల్ కోసం ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన సీఎం కేజ్రీవాల్

జూన్ 02, 2024: సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో తిహార్ జైల్లో లొంగిపోయిన కేజ్రీవాల్

జూన్ 05, 2024: ఆరోగ్య కారణాల దృష్ట్యా సీఎంకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిన రౌస్ ఎవెన్యూ కోర్టు

జూన్ 20, 2024: బెయిల్ మంజూరు చేసిన ఢిల్లీ హైకోర్టు.

జూన్ 21, 2024: కేజ్రీవాల్‌ను బెయిల్ ఇవ్వకూడదంటూ హైకోర్టును ఆశ్రయించిన ఈడీ

జూన్ 26, 2024: కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన సీబీఐ.

సెప్టెంబర్ 05, 2024: కేజ్రీవాల్ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ.. మద్యం కుంభకోణం కేసులో తనకు బెయిల్ ఇప్పించాలంటూ సీఎం కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ.. తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు.

సెప్టెంబర్ 13, 2024: కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు. తిహార్ జైలు నుంచి విడుదల

సర్పంచ్ పదవికి కూడా కౌశిక్ రెడ్డి అనర్హుడే -మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యాలు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కనీసం సర్పంచ్ పదవికి కూడా అనర్హుడంటూ విమర్శించారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. అతడు చేసిన చేసిన వ్యాఖ్యలకు సీఆర్ నైతిక బాధ్యత వహిస్తూ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేని అని అరికెపూడి గాంధీ ఇప్పటికే చెప్పారని అంటూ సచ్చిపోయిన పార్టీని బ్రతికించడం కోసం నాటకాలు అడుతున్నారు అంటూ బిఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు..

అరికెపూడి వివాదంలో కౌశిక్ రెడ్డి తలదూర్చడం ఏమిటంటూ ప్రశ్నించారు.. ఆంధ్రప్రాంత ప్రజల్ని తిట్టడం బీఆర్ఎస్ విధానామా ' అని కెసిఆర్ ను నిలదీశారు.. ఎపి వాళ్లు లేకుటే బీఆర్ఎస్‌కు ఇన్ని సీట్లు వచ్చేవా? అని మంత్రి ప్రశ్నించారు.. . హైదరాబాద్ ఇమేజ్ ని దెబ్బ తీయాలనేది వాళ్ల ఉద్దేశమని,.కాంగ్రెస్ శ్రేణులు వారి వలలో పడకుండా సంయమనం పాటించాలని కోరారు.

నాలాలపై హైడ్రా ఫోకస్ .. నేటి నుంచి సర్వే షురూ

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : ఇప్పటి వరకు గ్రేటర్ లో చెరువుల ఎఫ్టీఎల్, బఫర్‌జోన్లలో ఆక్రమణలను కూల్చేస్తున్న హైడ్రా ఇప్పుడు నాలాల పై ఫోకస్ పెట్టింది. టోలిచౌకీ , షేక్ పేట్. బల్కాపూర్ నాలాలను నేడు డ్రోన్ల సర్వే చేపట్టారు హైడ్రా సిబ్బంది. బాల్కాపూర్ నాలా గతంలో ఎంత వెడల్పు ఉండే ఇపుడు ఎంత మేర అక్రమణకు గురయ్యిందనేది డ్రోన్ల ద్వారా కొలతలు తీసుకుంటున్నారు. . ఇరిగేషన్ అధికారులతో కలిసి సమన్వయంతో సర్వే చేస్తున్నారు హైడ్రా అధికారులు.

ఇది ఇలా ఉంటే గ్రేటర్ పరిధిలో వెయ్యి కిలో మీటర్ల మేర వర్షపు నీటి కాల్వలుండగా మేజర్ నాలాలు 398 కిలోమీటర్లు, పైపులైన్ డ్రెన్లు, చిన్న సైజు నాలాలు 600 కిలోమీటర్ల వరకు ఉన్నాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో నాలాలు పూర్తిగా కనుమరుగయ్యాయి. ప్రస్తుతం ఉన్న నాలాలు చాలా ఏండ్ల కిందట నిర్మించినవి. రోజురోజుకు జనాభా పెరుగుతుండటంతో నాలాల్లోకి వస్తున్న వరద కూడా పెరిగిపోతోంది. మరో వైపు నాలాలు ఆక్రమిస్తుండడంతో వాటిని వెడల్పు చేసే అవకాశం లేకుండా పోతోంది. ఈ నేపథ్యంలో వరద ప్రవాహం పెరిగి కాలనీలు నీటమునుగుతున్నాయి. దీంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తన దృష్టిని నాలాలపై పెట్టారు.. నాలాల సర్వే పూర్తి అయిన తర్వాత వాటిపై ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు హైడ్రా సమాయత్తమవుతున్నది..

ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందజేస్తాం : మంత్రి రాజనరసింహ

సంగారెడ్డి, సెప్టెంబర్ 13 :విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సమాజ నిర్మాణం బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహఅన్నారు. ఆందోలు నియోజక వర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అందోలు నియోజక వర్గం ఎడ్యుకేషనల్ హబ్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. త్వరలో డీఎస్సీ ద్వారా 6,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. అలాగే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను అందజేస్తామని చెప్పారు. ఉద్యోగుల డీఏలు విడుదల చేయాలనే ఆలోచన సీఎం రేవంత్ రెడ్డికి ఉందన్నారు.

అలాంటి కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దు : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 13 :టెండర్లు పొంది పనుల్లో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దు. ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని అధికారులనే సీఎం రేవంత్ రెడ్డి(అఓ ఖీవలజీనిబిష్ణ ఖీవటటఎ) ఆదేశించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పైఅధికారులతో సమీక్ష నిర్వహించారు. జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్‌ల అభివృద్ధి, క్లీనింగ్, ఇతర పనుల్లో పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్టు15రోజుల్లోగా అందించాలన్నారు.

తప్పుడు రిపోర్టులు ఇస్తే అధికారులపైనా చర్యలు తప్పవన్న హెచ్చరించారు. ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయ డంలో ట్రాన్స్ జెండర్లను వాలంటీర్స్‌గా ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. హోమ్ గార్డ్స్ తరహాలో వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసక్తి ఉన్నవారి వివరాలను సేకరిం చాలని అధికారులను ఆదేశించారు.

మానవీయ కోణంలో వరద సాయం చేయండి .. కేంద్ర బృందంతో రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : మానవతా దృక్పథంతో వరద సాయం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వరద పరిశీలన బృందానికి విజ్ఞప్తి చేశారు.. రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరద నష్టం అంచనాకు జాతీయ విపత్తు నిర్వాహణ సంస్థ అడ్వయిజర్ కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని కేంద్ర బృందం క్షేత్ర స్థాయి పర్యటన పూర్తి చేసుకుని నేడు రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి తో భేటి అయింది.. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు..

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, పొంగులేటి వరద నష్టంపై కేంద్ర బృందంతో చర్చించారు. పంట నష్టం, ఆస్తుల విధ్వంసం వంటి వివరాలను కేంద్ర బృందానికి నివేదించారు ఇటీవల కాలంలో సంభవించిన వరదలకు తెలంగాణ రాష్ట్రం తీవ్రసాయిలో నష్టపోయిందని బృందానికి గణాంకాలతో సిఎం వివరించారు. భారీ వర్షాలకు ప్రధాన రహదారులు, కాలనీలు జలమయమయ్యాయని, . అనేక ఇళ్లు నీటిలో మునిగిపోయి ప్రజలు నిరాశ్రయులయ్యారని పేర్కొన్నారు. ఇండ్లు , పంటలు నష్టపోయి ఆర్థికంగా నష్టపోయారన్నారు. అన్నీ కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బాధితులకు మానవీయ కోణంలో కేంద్రం పెద్ద మొత్తంలో సాయం చేసి ఆదుకోవాలని రేవంత్ కేంద్ర బృందాన్ని కోరారు..

గణేష్ నిమజ్జనానికి 25 వేల మందితో బందోబస్తు ఏర్పాటు

– ఈనెల 17న ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం
–కీలక నిబంధనలు ప్రకటించిన హైదరాబాద్ సిటీ పోలీసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 13: గణేష్ ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఇప్పటికే అనేక వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. ఈనెల 17న ఖైరతాబాద్ మహాగణపతితో పాటు పెద్ద సంఖ్యలో వినాయాక విగ్రహాలు నిమజ్జనాలు జరుగనున్నాయి. ఇందుకోసం పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ... గణేష్ నిమజ్జనానికి 25 వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అన్ని శాఖల సమన్వయంతో గణేష్ నిమజ్జనం జరుగుతుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం మధ్యాహ్నం 1:30 గంటలలోపు పూర్తి అవుతుందని తెలిపారు. ఈ ఏడాది అదనంగా 10 శాతం వినాయక విగ్రహాలు ఏర్పాటు అయ్యాయన్నారు. అన్నిరకాల విగ్రహాలు కలిపి దాదాపు లక్ష వరకు ఉండొచ్చన్నారు. నాలుగు రోజులుగా హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జనాలు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 17న వేల సంఖ్యలో వినాయక విగ్రహాల నిమజ్జనం అవుతాయని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.



నిబంధనలు ఇవే..

గణేష్ నిమజ్జన శోభాయాత్రల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీసులు శుక్రవారం కీలక నిబంధనలు ప్రకటించారు. నిమజ్జనం రోజున పాటించాల్సిన ముందస్తు నియమాలను వెల్లడించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాలను తీసుకెళ్లడానికి అవసరమైన వాహనాన్ని ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున సౌత్ జోన్ పరిధుల నుంచి విగ్రహాలను తీసుకెళ్లేవారు ముందుగానే బయలుదేరాలని, వాహనానికి ఏసీపీ కేటాయించిన నంబర్‌ను ప్రదర్శించాలని తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ సిటీ పోలీసులు ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేశారు.

ఒక గణేష్ విగ్రహానికి ఒక వాహనం మాత్రమే అనుమతి ఉంటుంది.

–విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంపై లౌడ్ స్పీకర్‌ను అమర్చకూడదు.

–నిమజ్జనం రోజు వాహనాలపై డీజేతో కూడిన మ్యూజికల్ సిస్టమ్‌కు అనుమతి లేదు.

–రంగులు చల్లుకునేందుకు కాన్ఫెట్టి తుపాకులను ఉపయోగించకూడదు.

–విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంలో మద్యం లేదా మరేదైనా మత్తుమందులు సేవించిన వ్యక్తులకు అనుమతి ఉండదు

–రోడ్డుపై వాహనం వెళ్లేటప్పుడు ట్రాఫిక్‌ను ప్రభావితం చేయకూడదు

–ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకూడదు

–విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనం ఇతర వాహనాలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ఏదైనా ప్రార్థనా స్థలం దగ్గర లేదా మార్గంలో ఆపకూడదు.

–అప్పటి పరిస్థితులను బట్టి పోలీసు అధికారులు ఇచ్చే ఆదేశాల మేరకు వాహనాల కదలికలు ఆధారపడి ఉంటాయి.

–ఊరేగింపులో ఎవరూ కర్రలు/కత్తులు, కాల్పులు ఆయుధాలు, మండే పదార్థాలు లేదా ఇతర ఆయుధాలను తీసుకెళ్లకూడదు.

–జెండాలు లేదా అలంకారాల కోసం ఉపయోగించే కర్రలు 2 అడుగుల కంటే ఎక్కువ పొడవు ఉండకూడదు.

–వెర్మిలియన్, కుంకుమ లేదా గులాల్‌లను బాటసారులపై వేయకూడదు

–ఊరేగింపులో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు/రెచ్చగొట్టే ప్రసంగాలు/నినాదాలు లేదా రెచ్చగొట్టే సంకేతాలు లేదా బ్యానర్లు ఉపయోగించకూడదు. జనాలలో ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను దెబ్బతీసే ఇతర రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకూడదు.

–ఊరేగింపు సమయంలో బాణాసంచా ఉపయోగించకూడదు.

–పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలను పాటించాలి.

–ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే 100కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలి.

హరీష్ రావు అంటే తనకు గౌరవం కాని...ఆయన స్థాయిని తగ్గించుకుంటున్నారు

–గాజులు వేసుకునే మహిళల శక్తి ఏంటో కౌశిక్ రెడ్డికి చూపిస్తాం.
–కాంగ్రెస్‌కు ఇవ్వాల్సిన పీఏసీ పదవిని గతంలో అక్బరుద్దీన్‌కు ఎందుకిచ్చారు
– ప్రశ్నించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్ సెప్టెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎమ్మెల్యే గాంధీ నివాసానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వెళ్లారు. ఆంధ్ర వాళ్ళ ఓట్లు, డబ్బులు మాత్రమే బీఆర్ఎస్‌కు కావాలని.. అక్కడి వారితో వ్యాపారాలు కావాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి ఆంధ్ర వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీవా? వ్యక్తిగతమా? అని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి కామెంట్స్‌పై బీఆర్ఎస్ నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు. వ్యక్తిగతమైతే కౌశిక్ రెడ్డిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. గతంలో మహిళా గవర్నర్ ను కించపరిచిన చరిత్ర కౌశిక్ రెడ్డికి ఉందన్నారు. గాజులు వేసుకునే మహిళల శక్తి ఏంటో కౌశిక్ రెడ్డికి చూపిస్తామన్నారు. కాంగ్రెస్‌కు ఇవ్వాల్సిన పీఏసీ పదవిని గతంలో అక్బరుద్దీన్‌కు ఎందుకిచ్చారని దానం నాగేందర్ ప్రశ్నించారు. మేము జవాబు చెబితే బీఆర్ఎస్ వాళ్ళు తట్టుకోలేరన్నారు. ఇవన్నీ చేసుకుంటూనే ఇక్కడ వరకూ వచ్చామని అన్నారు.కౌశిక్ రెడ్డి బచ్చా అని దానం నాగేందర్ విమర్శించారు. హరీష్ రావు అంటే తనకు గౌరవమని... ఆయన స్థాయిని తగ్గించుకుంటున్నారన్నారు. మరికాసేపట్లో శంభీపూర్ నివాసం నుంచి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నివాసానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, కాకుండా.. ఎమ్మెల్సీ రాజు బయలుదేరనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ నివాసానికి కాంగ్రెస్ నేతలు వెళ్లనున్నారు. కాసేపట్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఇంటికి వైనంపల్లి హనుమంతరావు సైతం వెళ్లనున్నారు. ఇప్పటికే గాంధీ నివాసానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వచ్చారు. అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు మా ఇంటికొస్తే సాదర స్వాగతం పలుకుతానని పేర్కొన్నారు. కూర్చుని బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాలు మాట్లాడుకుంటామన్నారు. తనను ఆంధ్రోడన్న కౌశిక్ రెడ్డి కామెంట్స్‌కు కేసీఆర్ సమాధానం చెప్పాలన్నారు.కౌశిక్ రెడ్డి బతకటానికి వచ్చినట్లే.. తాను కూడా హైదరాబాద్ వచ్చాసన్నారు. తనకు.. కౌశిక్ రెడ్డితో పోలికనా? అని ప్రశ్నించారు. తన క్రమశిక్షణ హరీష్ రావుకు తెలుసని పేర్కొన్నారు. తనను బీఆర్ఎస్ పార్టీలో చేర్పించిందే హరీష్ రావు అని తెలిపారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని పేర్కొన్నారు. గతంలో పీఏసీ పదవి కాంగ్రెస్ నేత శ్రీధర్ బాబుకు అక్బరుద్దీన్

72 ఏండ్ల సుదీర్ఘ జీవితాన్ని సామాజిక న్యాయ స్థాపనకు అంకితం చేసిన సిపిఐఎం ఐదవ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి

కరుడుగట్టిన కామ్రేడ్, సీనియర్ కమ్యునిస్టు యోధుడు, మంచి రచయిత, కాలమిస్ట్, విద్యావేత్త, మహోన్నత వ్యక్తిత్వం మూర్తీభవించిన బడుగుల పక్షపాతిగా 72 ఏండ్ల సుదీర్ఘ జీవితాన్ని సామాజిక న్యాయ స్థాపనకు అంకితం చేసిన సిపిఐ- ఎం ఐదవ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ సమస్యతో ఢిల్లీ ఏయిమ్స్‌లో గత మూడు వారాలుగా వైద్యం తీసుకుంటూ నేడు అనగా 12 సెప్టెంబర్ 2024న తుది శ్వాస విడవడంతో దేశవ్యాప్త పౌర సమాజం, ముఖ్యంగా కమ్యునిస్టు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దుఃఖ సాగరంలో మునిగి పోతున్నారు. భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పార్లమెంటరీ పార్టీ నాయకుడు, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఏచూరి సీతారామ్ 12 ఆగష్టు 1952న ప్రభుత్వ అధికారిణి ఏచూరి కల్పకం - ఇంజనీర్ సర్వేశ్వర సోమయాజీ దంపతులకు మద్రాసులోని తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ప్రముఖ సంఘ సంస్కర్త దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ శిష్యురాలిగా తల్లి కల్పకం నేర్పిన సామాజిక న్యాయ బాధ్యతలను అర్థం చేసుకున్నారు. ఆమె సోదరుడు పూర్వ ఐఏఎస్ అధికారి, చీఫ్ సెక్రటరీ మోహన కందా మేనళ్లుడుగా సీతారామ్ రాజకీయాల పట్ల చిన్నతనం నుంచే ఆసక్తి పెంచుకున్నారు.

విద్యాభ్యాసం:

హైదరాబాదు 'ఆల్ సేయింట్స్ స్కూల్'లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన సీతారామ్ ఏచూరి 1967-69 ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కారణంగా 'నిజామ్ కాలేజీ'లో పియూసీని వదిలి తదనంతర విద్యాభ్యాసం ఢిల్లీలో కొనసాగింది. 1970లో డిల్లీ 'ప్రెసిడెంట్ ఎస్టేట్ స్కూల్'లో సిబిఎస్సీ చదివి పరీక్షలో జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి, ఢిల్లీ యూనివర్సిటీ 'సేయింట్ స్టీఫెన్స్ కాలేజీ'లో బి ఏ ఆనర్స్ (ఆర్థిక శాస్త్రం), 'జె ఎన్ యూ'లో ఎం ఏ ఎకనమిక్స్ ప్రథమ శ్రేణిలో పట్టాలు పొందారు. 1975లో సిపిఐ-ఎంతో చేరి ఇందిరాగాంధీ విధించిన అత్యవసర పరిస్థితిలో నిరసనల్లో పాల్గొని అరెస్టు కావడంతో జెఎన్‌యూలో రీసెర్చ్ స్కాలర్‌గా పిహెచ్‌డి పూర్తి చేయలేక పోయారు. వీసా మజుందార్ గారి కూతురును వివాహమాడి కొన్నాళ్లకు విడాకులు తీసుకొని సీమా చిస్తీని(బిబిసి డిల్లీ ఎడిటర్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రెసిడెంట్ ఎడిటర్) రెండవ వివాహం చేసుకున్నారు. హిందూస్తానీ టైమ్స్ పత్రికలో సంపాదకీయ వ్యాసాలు రాయడంలో మన సీతారామ్ మేధో సంపత్తిలో దిట్ట అని నిరూపించుకున్నారు. 34వ ఏట కుమారుడు అశీష్ 2021లో కరోనాతో మరణించగా, కుమార్తె అఖిల హిస్టరీ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్నారు.

రాజకీయ జీవన ప్రస్థానం:

50 ఏండ్ల క్రితం జెఎన్‌యూలో విద్యార్థి నాయకుడిగా రాజకీయ జీవితం ప్రారంభించిన సీతారామ్ విద్యార్థిగా ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, తదనంతరం జాతీయ అధ్యక్షుడిగా తన నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. 1970ల్లో జెఎన్‌యూ పర్యటనను వ్యతిరేకించి నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి యూనివర్సిటీ విద్యార్థుల కోరికలు వినిపిస్తూ రాజీనామా చేయాలని ముందుండి ధైర్యంగా పోరాడారు. జెఎన్‌యూ ఎన్నికల్లో మూడు సార్లు గెలిచి అధ్యక్షుడిగా నాయకత్వ పటిమ చూపారు. 1975లో సిపిఐ-ఎంతో చురుకైన కార్యకర్తగా చేరి 1984లో సిపిఐ-ఎం సెంట్రల్ కమిటీలో సభ్యుడిగా ఎదిగారు. 1985లో సిపిఐ-ఎం కాంగ్రేస్, 1988లో సెంట్రల్ సెక్రటేరియట్, 1992లో సిపిఐ-ఎం పాలిట్‌బ్యూరోలకు ఎన్నికైనారు. 1996లో యూపిఏ కూటమి ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు. 19 ఏప్రిల్ 2015 నుంచి నేటి వరకు సిపిఐ-ఎం ప్రధాన కార్యదర్శిగా అమూల్య సేవలు అందించారు. 2015 - 17 వరకు పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. ఇటీవల ఏర్పడిన 'ఇండియా కూటమి' నిర్మాణంలో ప్రధాన భూమిక నిర్వహించిన ఏచూరి పలు పార్టీలను ఏకతాటిపైకి తేగలిగారు. కాంగ్రేస్ అగ్ర నాయకులు సోనియా, రాహుల్ గాంధీలతో సత్సంబంధాలను కలిగిన ఏచూరి తీరును స్వంత సిపిఐ-ఎం పార్టీ నాయకులే కాకుండా కాంగ్రేస్ నాయకుల విమర్శలు కూడా ఎదుర్కొన్నారు.

ఏయిమ్స్ ఢిల్లీకి పార్థివ దేహాన్ని దానం చేసిన కుటుంబం:

2017లో రాజ్యసభలో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు, అత్యంత ప్రతిభ కలిగిన రాజకీయ వ్యవస్థను ప్రభావితం చేయగల ఆకర్షణీయ వ్యక్తిత్వం స్వంతం చేసుకున్న ఏచూరి సీతారామ్ నిజాయితీకి ప్రతిరూపంగా కమ్యునిస్టు భావాలను ఆకళింపు చేసుకున్న చురుకైన వ్యక్తిగా దేశ రాజకీయాల్లో తనదైన చెరగని ముద్ర వేశారు. తన మరణానంతరం తన పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి (ఏయిమ్స్ - ఢిల్లీ) దానం చేయాల్సిందిగా కోరుకున్న ఏచూరి సీతారామ్ ప్రదర్శించిన విలువలు, నడిచిన సన్మార్గం మనందరికీ జీవిత పాఠం కావాలి, వారి అడుగు జాడల్లో మనం నడిచి వారి ఆత్మకు శాంతి చేకూర్చడానికి ప్రయత్నిద్దాం.

ప్రముఖ కామ్రేడ్స్ సుర్జిత్ సింగ్, జ్యోతి బసు లాంటి నాయకులను ఆదర్శంగా తీసుకొన్న ఏచూరి చూపిన రాజకీయ పరిపక్వత, నైతిక ప్రవర్తన, నీతి నియమాలకు పట్టం కట్టిన అర్ధ శతాబ్దపు జీవన ప్రస్థానం నేటి యువభారతానికి, ముఖ్యంగా కుళ్లిన రాజకీయ వ్యవస్థకు దారి దీపం కావాలని కోరుకుందాం.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

మహా అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

- కోసూరి శ్రీనివాసరావు

ఖమ్మం, సెప్టెంబర్ 13 : (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం, వైరా, నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపిన

కొనిజర్ల ప్రాంతలలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన మండపాలలో ప్రత్యేక పూజ మహా అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని భక్తి నిష్ఠ నియమాలతో నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, మాజీ వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య, కౌన్సిలర్ లక్ష్మిబాయి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయల వుల్లయ్య, పొట్టవల్లి శేషగిరిరావు, పరికపల్లి శ్రీను, షేక్ గాలిబ్ పాషా, ఉమ్మినేని కృష్ణ, అనంతరెడ్డి, కమతం రామకృష్ణ, నల్లవోతు లక్ష్మయ్య, కోసూరి నాగసైదులు, బిక్యనాయక్, సాయి, చిన్న బాబు, తదితరులున్నారు.

అభివృద్ధికి ఆమడదూరంలో జ్ఞాన సరస్వతి ఆలయం

బాసర సరస్వతి ఆలయ అభివృద్ధికి నిర్లక్ష్యమెందుకో..
-అభివృద్ధికి నోచని జ్ఞాన సరస్వతి దేవస్థానం
-బాసరలో సమస్యలతో భక్తులు సతమతం
-కార్యరూపం దాల్చని మాజీ సీఎం కేసీఆర్ హామీ
-గర్భాలయం లీకేజీలతో వర్షపు నీరు
-క్యూ కాంప్లెక్స్‌లోవాష్ రూమ్స్ లేక మహిళల అవస్థలు

ఆదిలాబాద్, సెప్టెంబర్ 13 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత యాదాద్రి, వేములవాడ ఆలయాలకు ఇచ్చిన ప్రాధాన్యం బాసర శ్రీజ్ఞాన సరస్వతి ఆలయానికి ఇవ్వడం లేదని భక్తులతోపాటు ఈ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలో ప్రఖ్యాతి గాంచిన బాసర శ్రీజ్ఞానసరస్వతి



ఆలయంపై పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి.భారత దేశంలో ఉన్న ప్రముఖ సరస్వతీ ఆలయాల్లో ఒకటి కాశ్మీర్‌లో ఉండగా, రెండోవది బాసరలోనే ఉంది. బాసరలో జ్ఞాన సరస్వతీ అమ్మవారు మహాలక్ష్మి, మహాకాళి సమేతులై కొలువుదీరి ఉన్నారు. ఈ ఆలయం చాళుక్యుల కాలంలో నిర్మించారు. అమ్మవారు దర్శనం కోసం దేశ నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. ఎంతో ప్రాధాన్యత గల ఈ పురాతన ఆలయంపై నిర్లక్ష్యమెందుకో అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

బాసర శ్రీజ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యం భక్తులు రద్దీ ఉంటుంది. ఇక్కడ సరస్వతీ ఆలయంలో బాలబాలికలకు అక్షరాభ్యాసం చేయడానికి దేశ నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. తెలంగాణ, ఆంధ్ర నుంచే కాకుండా దేశ నలుమూల నుంచి కూడా భక్తులు ఇక్కడకు వస్తారు. కొందరు భక్తులు రాత్రి వేళ ఇక్కడ ఉండి తెల్లవారు జామున జరిగే పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు. వసంత పంచమి, దసరా రోజుల్లో వేలాది మంది భక్తులు ఇక్కడ అమ్మవారిని దర్శించుకుంటారు. అలాంటి రోజుల్లో సుమారు ఆరేడు గంటలు క్యూలో ఉంటూ అమ్మవారిని దర్శించుకుంటుంటారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బాసర ఆలయానికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు దాటినా బాసర క్షేత్రం ఆలయ అభివృద్ధి మాత్రం గడపదాటలేదు. దేవాలయ అభివృద్ధికి 2018 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో 50 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు అప్పటి ప్రభుత్వం కేటాయించింది. అయితే ఆ నిధులు మాత్రం విడుదల కాలేదు. దీంతో ఆలయ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉంది.

ఏమాత్రం వర్షం పడినా అమ్మవారి సన్నిధిలోని గర్భాలయంలో లీకేజీలు ద్వారా నీరు కిందకు పడుతుంది. ఏకధాటిగా వర్షాలు కురిస్తే చెరువుగా మారుతుంది. గర్భాలయంలో భక్తులపై నీరు పడకుండా ఆలయ అధికారులు టబ్బులను ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాకార మండపం సైతం వర్షాలకు శ్లాబ్ నుంచి కూడా నీరు లీకేజీ ఉంటుంది. గత ప్రభుత్వం ఆలయ ప్రాంగణంలో సుమారు రూ. 8 కోట్లతో రెండు తాత్కాలిక షెడ్డులను నిర్మించారు. ఆలయ వసతి భవనాల పై ఏసీ వసతి భవనలు కూడా నిర్మించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన 50 కోట్ల నిధులను విడుదల చేస్తే ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేవి.

భక్తుల రద్దీకి అనుగుణంగా మండపాలు, క్యూ కాంప్లెక్స్ లేక పోవడంతో భక్తులు చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఆలయ క్యూ లైన్‌లో మరుగుదొడ్లు లేక మహిళ భక్తులు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు. వసంత పంచమి, దసరా రోజుల్లో సుమారు ఏడు గంటల క్యూలైన్‌లో భక్తులు వేచి ఉండాల్సి ఉంటుంది.

సాంక్రామిక వ్యాధుల పట్ల మన సన్నద్ధత - భవిష్య కార్యాచరణపై నిపుణుల బృందం నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :సాంక్రామిక వ్యాధుల పట్ల మన సన్నద్ధత - భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై నిపుణుల బృందం తయారు చేసిన నివేదికను నీతి ఆయోగ్ ఈ రోజు విడుదల చేసింది. భవిష్యత్తులో దాపురించే ఏదైనా ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి లేదా వంటి మహమ్మారిని ఎదుర్కొనే విషయంలో దేశం సిద్ధంగా ఉండడం కోసం, వేగంగా స్పందించే వ్యవస్థను కలిగి ఉండడంకోసం ఈ నివేదిక ద్వారా ఒక నమూనా ప్రణాళికను నిపుణుల బృందం అందించింది.

కోవిడ్ -19 అంటువ్యాధి నిస్సందేహంగా చివరి మహమ్మారి కాదు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని అనూహ్య పరిస్థితులు, జీవావరణ వ్యవస్థలో వస్తున్న మార్పులు, వాతావరణం, మానవ-జంతు-వృక్ష జాతుల మధ్య ఉండే పరస్పర సంబంధాల కారణంగా భారీ స్థాయిలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో వచ్చే ప్రజారోగ్య ముప్పుల్లో 75 శాతం జంతువుల ద్వారా సంక్రమించే అవకాశం ఉంది. అనారోగ్య సమస్యలై ఉండవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఓ) హెచ్చరించింది. ఈ సమస్యలు ప్రస్తుతం మనుగడలో ఉన్న, తిరిగి పుట్టుకొచ్చే, కొత్త రకం వ్యాధి కారకాల కారణంగా సంభవించవచ్చు.

దీని దృష్ట్యా, భవిష్యత్తు మహమ్మారి సంసిద్ధత, అత్యవసర ప్రతిస్పందన కోసం ఒక కార్యాచరణ వ్యూహాన్ని తయారు చేసేందుకు నీతి ఆయోగ్ ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. జాతీయంగాను, ప్రపంచ స్థాయిలోను కోవిడ్ 19ను ఎలా ఎదుర్కొన్నది పరిశీలించడం, ఈ విషయంలో సాధించిన విజయ గాథలను, ఎదుర్కొన్న సవాళ్లను సేకరించి వాటిద్వారా నేర్చుకున్న ముఖ్యమైన గుణపాఠాలను తెలియజేయడం మొదలైనవి ఈ నిపుణుల బృందానికి నిర్దేశించిన నిబంధనలు. కీలక అంతరాలను అంచనా వేసి భవిష్యత్తులో దాపురించే ఏదైనా ప్రజారోగ్య సంక్షోభాన్ని మరింత సమర్థవంతంగా, ప్రభావవంతంగా ఎదుర్కొనేలా దేశాన్ని తయారు చేసేలా ఈ కార్యాచరణ చట్రాన్ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

గ్రీన్ హైడ్రోజన్ కోసం భారత్ విజన్‌ని వివరించిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు ఢిల్లీలో గ్రీన్ హైడ్రోజన్ అంతర్జాతీయ సదస్సు (ఐసిజిహెచ్-2024) రెండో ఎడిషన్‌ను వీడియో సందేశం ద్వారా ప్రారంభించారు, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో భారతదేశం నిబద్ధతను పునరుద్ఘాటించారు. ప్రపంచ ఇంధన రంగానికి గ్రీన్ హైడ్రోజన్ ఆశావహమైన అదనపు జోడింపు అని అన్నారు.

"స్వచ్ఛమైన, పచ్చటి ప్రపంచాన్ని ఆవిష్కరించడానికి భారత్ పూర్తిగా కట్టుబడి ఉంది. గ్రీన్ ఎనర్జీపై మా పారిస్ ఒప్పంద హామీని షెడ్యూల్ కంటే చాలా ముందుగానే నెరవేర్చిన జీ20 దేశాలలో మేము మొదటి వాళ్ళం. మేము ఇప్పటికే ఉన్న పరిష్కారాలను బలోపేతం చేస్తూనే, కొత్త, వినూత్న విధానాలను స్వీకరించడంపై కూడా దృష్టి పెడుతున్నాం. శుద్ధి కర్మాగారాలు, ఎరువులు, ఉక్కు, హెవీ డ్యూటీ రవాణా వంటి హార్డ్-టు-ఎలక్ట్రిఫై రంగాలను డీకార్బనైజ్ చేయగల సామర్థ్యంతో జరుగుతున్న పురోగతిలో గ్రీన్ హైడ్రోజన్ ఒకటి" అని ప్రధాని స్పష్టం చేశారు.

''గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వినియోగం, ఎగుమతి కోసం భారతదేశాన్ని గ్లోబల్ హబ్‌గా చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాం. 2023లో ప్రారంభించిన నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్, ఈ ఆశయాన్ని సాకారం చేయడంలో కీలకమైన అడుగు. ఇది ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది, మౌలిక సదుపాయాలను నిర్మిస్తుంది, పరిశ్రమ వృద్ధిని ప్రేరేపిస్తుంది, ఇంకా గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పెట్టుబడులను ఆకర్షిస్తుంది" అని అన్నారు.

పునరుత్పాదక ఇంధన అభివృద్ధిలో దేశ నాయకత్వాన్నివివరిస్తూ, "గత దశాబ్దంలో భారత్ శిలాజేతర ఇంధన సామర్థ్యం దాదాపు 300 శాతం పెరిగింది. అదే కాలంలో మన సౌరశక్తి సామర్థ్యం ఆశ్చర్యకరంగా 3000 శాతం వృద్ధిని సాధించింది." అని ప్రధాని తెలిపారు.

ఈ సందర్భంగా, కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ వెంకటేష్ జోషి, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని విస్తరించడం, గ్రీన్ హైడ్రోజన్ అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వ వ్యూహాత్మక కార్యక్రమాలను వివరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో గ్రీన్ హైడ్రోజన్‌లో ప్రపంచ అగ్రగామిగా భారత్ దూసుకుపోతోందని ఆయన అన్నారు.

జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ (ఎన్జీహెచ్ఎం) గురించి ప్రస్తావిస్తూ, అభివృద్ధి చెందుతున్న ఈ రంగంలో దేశాన్ని కీలక పాత్ర పోషించే లక్ష్యంతో ఈ మిషన్ ప్రారంభం అయిందని మంత్రి అన్నారు. ఇది ఇంధన స్వావలంబన, ఆర్థిక వృద్ధి రెండింటినీ నిర్ధారిస్తుందని ఆయన తెలిపారు. "ఈ మిషన్ రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం, 6 లక్షల ఉద్యోగాలను సృష్టించడం మాత్రమే కాకుండా, సహజ వాయువు, అమ్మోనియా దిగుమతులపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. దీని వల్ల లక్ష కోట్ల రూపాయలు ఆదా అవుతాయి. మేము ముందుకు సాగుతున్నప్పుడు, 2030 నాటికి 5 ఎంఎంటీ కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి మా ప్రయత్నాలు దోహదపడతాయి, ప్రపంచ వేదికపై భారతదేశాన్ని సుస్థిర అభివృద్ధి దిశగా పయనింప జేస్తుంది" అని కేంద్ర మంత్రి అన్నారు.

దేశ జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ ద్వారా నిర్దేశించిన ప్రతిష్టాత్మక లక్ష్యాలను పెట్రోలియం, సహజ వాయువు మంత్రి శ్రీ హర్దీప్ ఎస్ పూరి వివరించారు. ''2070 నాటికి నికర-సున్నా ఉద్గారాలను సాధించడానికి భారత్ నిబద్ధతతో ఉంది. ఇందుకు గ్రీన్ హైడ్రోజన్‌పై ప్రత్యేక దృష్టితో సహా బహుముఖ విధానం ఉంటుంది. 2030 నాటికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలనే మా లక్ష్యం మన ఆర్థిక వ్యవస్థను డీకార్బనైజ్ చేయడంలో కీలకమైన దశ. దీనికి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి, 125 గిగావాట్ల కొత్త పునరుత్పాదక శక్తి సామర్థ్యం అభివృద్ధి అవసరం" అని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

"ఈ మిషన్ ఏటా 15 మిలియన్ మెట్రిక్ టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించడమే కాకుండా దిగుమతులలో గణనీయమైన పొదుపును కూడా చేస్తోంది. మేము సమర్థవంతమైన ఆర్థిక వ్యయం, సమగ్ర ప్రోత్సాహక విధానంతో ఈ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి పైలట్ ప్రాజెక్ట్‌లు, హైడ్రోజన్ హబ్‌లు, ఆర్ అండ్ డీ కార్యక్రమాలను అమలు చేస్తున్నాము. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే పరిశ్రమ భాగస్వాములు రెండింటి సహకార ప్రయత్నాలపై ఈ మిషన్ విజయం ఆధారపడి ఉంటుంది" అని శ్రీ హర్దీప్ ఎస్ పూరి తెలిపారు.

కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ భూపిందర్ ఎస్ భల్లా భారతదేశ పునరుత్పాదక ఇంధన విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలను వివరించారు. సున్నా కర్బన ఉద్గారాలతో స్వచ్ఛమైన శక్తి వనరుగా గ్రీన్ హైడ్రోజన్ పాత్రను, బహుళ రంగాలలో దాని విభిన్న అనువర్తనాలను వెల్లడించారు. ప్రధాన మంత్రి పంచామృత పథకానికి అనుగుణంగా భారతదేశం ప్రతిష్టాత్మక గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యాలను వివరించారు. ఇందులో 2030 నాటికి 500 జీడబ్ల్యూ శిలాజేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించడం, 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను చేరుకోవడం వంటి లక్ష్యాలు ఉన్నాయి.

రవాణా, షిప్పింగ్ రంగాలలో పైలట్ ప్రాజెక్ట్‌లు, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ల ఏర్పాటు, పరిశోధన, అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, అలాగే నిల్వ, రవాణా వంటి విభాగాల కోసం కేటాయించిన బడ్జెట్‌పై కూడా శ్రీ భూపిందర్ ఎస్. భల్లా మాట్లాడారు. దేశంలో హైడ్రోజన్ డిమాండ్ గణనీయంగా పెరుగుతుందన్న అంచనా ఉందని, 2050 నాటికి సంవత్సరానికి 29 ఎంఎంటీకి చేరుకునే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ఎన్ఐజీహెచ్చీ (గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్ కోసం వ్యూహాత్మక జోక్యం) కార్యక్రమం, నిబంధనలు, సంకేతాలు, ప్రమాణాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. వీటికి 152 ప్రమాణాలు సిఫార్సు చేయగా, 81 ఇప్పటికే ప్రచురణ అయ్యాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ప్రధాన శాస్త్ర సలహాదారు ప్రొఫెసర్ అజయ్ కె. సూద్ గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో శాస్త్రీయ పరిశోధన పాత్రపై అంతర్ దృష్టులను పంచుకున్నారు. "గ్రీన్ హైడ్రోజన్‌ను సరసమైనదిగా, వినియోగవంతంగా మార్చడానికి వినూత్న పరిశోధన, సాంకేతిక పురోగతులు చాలా ముఖ్యమైనవి. నవాళ్లను అధిగమించడానికి, గ్రీన్ హైడ్రోజన్ మూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి మనం పరిశోధనలు, అభివృద్ధికి మద్దతునిస్తూనే ఉండాలి, "అని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా గ్రీన్ హైడ్రోజన్ రంగంలో భారతదేశ పురోగతి, భవిష్యత్తు ఆకాంక్షలను వివరిస్తూ "ఇండియాస్ జర్నీ టువర్డ్స్ ఎ గ్రీన్ హైడ్రోజన్ ఎకానమీ'' పేరుతో వీడియో ప్రదర్శించారు.

సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (డిఎస్ఐఆర్) సెక్రటరీ డాక్టర్ ఎన్. కలైసెల్వి వందన సమర్పణతో ప్రారంభ సెషన్ ముగిసింది. "గ్రీన్ హైడ్రోజన్‌లో జరుగుతున్న పరివర్తనలో దేశం ముందంజలో ఉంది. పుష్కలంగా పునరుత్పాదక వనరులు, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలతో, మన దేశం ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉంది" అని ఆమె అన్నారు.

గ్రీన్ హైడ్రోజన్ 2024 రెండవ అంతర్జాతీయ సమావేశం (ఐసిజిహెచ్-2024) సున పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్, సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ డిపార్ట్‌వెంట్‌తో కలిసి కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వ ప్రధాన శాస్త్ర సలహాదారు కార్యాలయం నిర్వహిస్తున్నాయి. అమలు, విజ్ఞాన భాగస్వాములుగా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈసీఐ) ఈవైలు ఉన్నాయి. పారిశ్రామిక భాగస్వామిగా ఫిక్కి ఉంది.

ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెటుకొని మాట్లాడు

- మహిళ లోకానికి వెంటనే క్షమాపణ చెప్పాలి - ఓబీసీ నేత బమ్మిడి శ్రీనివాస్ యాదవ్

ఖమ్మం, సెప్టెంబర్ 13 : (నేటినిజం ప్రతినిధి): పార్టీ మారిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.

ఈసందర్భంగా బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన ఎమ్మెల్యేలపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇజ్జత్ లేనోళ్లు, చేతగానోళు అంటూ మీఅందరికీ గాజులు పంపిస్తానని దురహంకారంతో యావత్ మహిళ లోకాన్ని కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను సహించేది లేదని వ్యాఖ్యానించారు. మాజీ గవర్నర్ ను కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. కెసిఆర్, కేటీఆర్ దగ్గర హైలెట్ రాజా అని పేరు తెచ్చుకోవడం కోసమే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి వెంటనే మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆసియా పసిఫిక్ పౌర విమానయాన మంత్రుల రెండో సదస్సుకు హాజరు కానున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :సెప్టెంబర్ 12న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో సాయంత్రం 4 గంటలకు పౌర విమానయాన రంగంపై నిర్వహించనున్న 2వ ఆసియా-పసిఫిక్ మంత్రుల సమావేశానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా జరిగే సమావేశంలో ఆయన ప్రసంగించనున్నారు.

ఆసియా-పసిఫిక్ ప్రాంత విమానయాన రంగాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే ఒక దార్శనిక ప్రణాళిక అయిన "ఢిల్లీ డిక్లరేషన్"ను సభ్య దేశాలన్నీ ఆమోదించినట్లు ఈ సందర్భంగా ప్రధాని ప్రకటించనున్నారు.ఆసియా పసిఫిక్ పౌర విమానయాన రంగంలో భద్రత, రక్షణ, సుస్థిరతను పెంపొందించడంలో ఈ సదస్సు, అలాగే ఢిల్లీ డిక్లరేషన్ ఆమోదం కీలక ముందడుగు కానున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాల మధ్య సహకార స్ఫూర్తికి ఇది నిదర్శనం అవుతుంది.

అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసీఏఓ) సహకారంతో భారత పౌర విమానయాన శాఖ నిర్వహిస్తున్న ఆసియా-పసిఫిక్ మంత్రుల సదస్సులో ఈ ప్రాంతంలోని ఆయా దేశాలకు చెందిన రవాణా, విమానయాన మంత్రులు, నియంత్రణ సంస్థలు, ఈ రంగంలోని నిపుణులు పాల్గొంటారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య మరింత సహకారాన్ని పెంపొందిస్తూనే, మౌలిక సదు

ఆ సమయం వచ్చేసిందన్న టాటా ఎలక్ట్రానిక్స్ ప్రెసిడెంట్, సీఈఓ డాక్టర్ రణధీర్ ఠాకూర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ఉత్తరప్రదేశ్ గ్రేటర్ నోయిడాలో ఉన్న ఇండియా ఎక్స్ పో మార్ట్‌లో సెమికాన్ ఇండియా 2024ను ప్రారంభించారు. ఈ సదస్సును సెప్టెంబర్ 11 నుంచి 13 వరకు 'సెమికండక్టర్ భవిష్యత్తును తీర్చిదిద్దటం' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. మూడు రోజుల సదస్సులో సెమికండక్టర్ల విషయంలో భారత్‌ను ప్రపంచ కేంద్రంగా మార్చే వ్యూహం, విధానంపై చర్చించనున్నారు. ఈ పరిశ్రమకు చెందిన ప్రపంచ నాయకత్వ స్థాయి వ్యక్తులు, కంపెనీలు, నిపుణులను ఏకతాటిపైకి తీసుకువచ్చే ఈ సదస్సులో ప్రపంచ సెమికండక్టర్ దిగ్గజాల అగ్రనాయకత్వం పాల్గొంటోంది. సదస్సులో 250 మందికి పైగా ప్రదర్శనదారులు, 150 మంది వక్తలు పాల్గొంటున్నారు.

సెమికాన్ ఇండియా 2024 లో లభించిన స్పాగతాన్ని సెమి సీఈఓ శ్రీ అజిత్ మనోచా ప్రశంసించారు. ఈ కార్యక్రమం అపూర్వం, అమోఘమని ఆయన వర్ణించారు. మొత్తం ఎలక్ట్రానిక్ సరఫరా వ్యవస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న, ప్రపంచ వ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తోన్న 100 మందికి పైగా సీఈఓలు, సీఎక్స్‌ఓలు ఒక వేదిక పంచుకునే ఈ కార్యక్రమం స్థాయి చాలా పెద్దదని ఆయన మెచ్చుకున్నారు. దేశం, ప్రపంచం, పరిశ్రమ, మానవాళి ప్రయోజనం కోసం సెమికండక్టర్ కేంద్రంగా మారాలనే భారత ప్రయాణంలో విశ్వసనీయ భాగస్వామిగా మారే విషయంలో పరిశ్రమ నిబద్ధతపై ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి మోదీ నూత్రమే అవేయువైనవృద్ధికి మూలమన్న ఆయన.. సెమి కండక్టర్ పరిశ్రమ ప్రపంచంలోని ప్రతి పరిశ్రమకు, మరీ ముఖ్యంగా మానవాళికి ఆధారమని అన్నారు. భారత్‌లోని 140 కోట్ల మంది, ప్రపంచంలోని 800 కోట్ల మంది ప్రజల కోసం పనిచేస్తానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

టాటా ఎలక్ట్రానిక్స్ అధ్యక్షుడు, సీఈఓ డాక్టర్ రణధీర్ ఠాకూర్ ఈ చరిత్రాత్మక సమావేశాన్ని సుసాధ్యం చేసినందుకు నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. సెమికండక్టర్ పరిశ్రమను భారత్‌కు తీసుకొచ్చే విషయంలో ఆయన దార్శనికతను ప్రశంసించారు. ఈ ఏడాది మార్చి 13న ధోలేరాలో దేశంలోనే మొట్టమొదటి వాణిజ్య ఫ్యాబ్రికేషన్ కేంద్రానికి, అస్సాంలోని జాగిరోడ్‌లో తొలి స్వదేశీ ఓశాట్ కర్మాగారానికి ప్రధాని శంకుస్థాపన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ రెండు పరిశ్రమలకు అనుమతులు రికార్డు సమయంలో ఇచ్చారని పేర్కొన్నారు. భారత సెమికండక్టర్ మిషన్ భాగస్వామ్యం, ప్రకటించిన వాటిలో కార్యచరణలోనికి తీసుకొచ్చే వాటి సంఖ్య అద్భుతంగా ఉందని, ఇవి అత్యవసర పద్ధతిలో పనిచేయాలన్న ప్రధాని సందేశానికి అనుగుణంగా ఉన్నాయని కొనియాడారు. చివ్ తయారీలో కీలకమైన 11 రకాల వ్యవస్థల గురించి ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ చర్యలు సెమికాన్ 2024 లో ఈ వ్యవస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చాయని అన్నారు. మరింత వృద్ధిని సాధించేందుకు ప్రధాని అంతర్జాతీయ స్థాయికి చేరువవటంతో పాటు భారత సెమికండక్టర్ మిషన్‌కు ఇస్తోన్న ప్రాధాన్యత వల్ల ఈ వ్యవస్థలతో కీలకభాగస్వామ్యాలు నెలకొన్నాయని అన్నారు. సెమికండక్టర్ పరిశ్రమ వికసిత్ భారత్ 2047 దార్శనికతకు పునాదిగా మారుతుందని, ఇది ఉద్యోగాల కల్పనపై గుణాత్మక ప్రభావాన్ని చూపుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారత సెమికండక్టర్ కలను సాకారం చేయడంలో ప్రధాని నాయకత్వం, దార్శనికతను ప్రశంసిస్తూ? 'ఇదే సమయం, సరైన సమయం' అని పేర్కొన్నారు.

ఎన్ఎక్స్‌పీ సెమికండక్టర్స్ సీఈఓ శ్రీ కర్ట్ సీవర్స్ సెమికాన్ 2024లో భాగం కావడం పట్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం భారత్‌లో భారీ మార్పుకు సంబంధించిన ప్రయాణాన్ని సూచిస్తుందని అన్నారు. విజయానికి కావాల్సిన మూడు లక్షణాలైన ఆశయం, విశ్వాసం, సహకారం వాటి గురించి ప్రధానంగా మాట్లాడారు. ఈ రోజు కార్యక్రమం భాగస్వామ్యానికి నాంది పలుకుతుందని అన్నారు. దేశంలో వస్తోన్న భారీ మార్పు గురించి ఆయన మాట్లాడుతూ? ప్రపంచం కోసమే కాకుండా దేశం కోసం కూడా భారత్‌లో కృషి జరుగుతోందన్నారు. సెమికండక్టర్ పరిశ్రమ ఇతర రంగాలపై చూపే ప్రభావాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఇది రాబోయే కొన్ని సంవత్సరాలలో భారత్‌ను అత్యంత శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ఉపకరిస్తుందని అన్నారు. ఎన్ఎక్స్‌పీ పరిశోధన, అభివృద్ధి వ్యయం బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయడం గురించి ఆయన తెలియజేశారు. దీర్ఘకాలంలో వ్యాపారం నిర్వహించుకునేందుకు అవసరమైన సృజనాత్మకత, ప్రజాస్వామ్యం, విశ్వాసం అనే మూడింటిని వ్యవస్థలోకి ప్రధాని తీసుకొచ్చారని కొనియాడారు.

ఇక్కడ ఇంత విజయవంతమైన, ఎప్పటికీ గుర్తుండిపోయే కార్యక్రమాన్ని నిర్వహించినందుకు రెనెసాస్ సీఈఓ శ్రీ హిడేతోషి షిబాటా ప్రధాన మంత్రిని అభినందించారు. ఇంతటి ప్రఖ్యాత సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, భారతదేశపు మొట్టమొదటి అసెంబ్లీ, పరీక్ష(టెస్టింగ్) కేంద్రాలను గుజరాత్‌లో ఏర్పాటు చేయడం గర్వకారణమని అన్నారు. ఇప్పటికే ప్రయోగాత్మక లైన్ (పైలట్ లైన్) నిర్మాణం జరుగుతోందని.. బెంగళూరు, హైదరాబాద్, నోయిడా నగరాల్లో కార్యకలాపాలను విస్తరించడం గురించి మాట్లాడారు. భారత, అంతర్జాతీయ మార్కెట్ కోసం విలువ ఆధారిత అధునాతన సెమికండక్టర్ డిజైన్ కార్యకలాపాలు చేపట్టేందుకు వచ్చే ఏడాది నాటికి భారత్‌లో తమ ఉద్యోగుల సంఖ్య రెట్టింపు అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాని లక్ష్యాన్ని సాకారం చేసేందుకు సెమికండక్టర్ టెక్నాలజీని దేశానికి తీసుకురావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

సెమికాన్ 2024 విషయంలో ప్రధాని మోదీని అభినందించిన ఐఎంఈసీ సీఈఓ శ్రీ లూక్ వాన్ డెన్ హోవ్, సెమికండక్టర్ తయారీని ప్రోత్సహించడానికి భారతదేశానికి ఆయన దార్శనికత, నాయకత్వం స్పష్టమైన మార్గాన్ని అందిస్తుందని అన్నారు. దీర్ఘకాల దృష్టిలో అర్‌డీ వ్యూహాన్ని ఏర్పాటు చేయడానికి, పెట్టుబడి పెట్టేందుకు ప్రధాని నిబద్ధతతో ఉన్నారని.. ఇది పరిశ్రమకు చాలా ముఖ్యమైనదని అన్నారు. ప్రధాని ప్రతిష్టాత్మక ప్రణాళికలకు మద్దతు ఇవ్వడానికి బలమైన, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయడానికి ఐఎంఈసీ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. విశ్వసనీయమైన సరఫరా గొలుసు అవసరాన్ని నొక్కిచెప్పిన ఆయన, "ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యం కంటే ఎవరు బాగా నమ్మకమైన భాగస్వామి కాగలరు" అని అన్నారు.

పరిశుభ్రతను పెంపొందించడం, అపరిష్కృత అంశాల పరిష్కారానికి అక్టోబరు 2-31 మధ్య గ్రామీణాభివృద్ధి శాఖ అధ్వర్యంలోని గ్రామీణాభివృద్ధి విభాగం ప్రత్యేక కార్యక్రమం 4.0

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :స్వచ్ఛతను తప్పనిసరి చేయడం, ప్రభుత్వ కార్యాలయాల్లో అపరిష్కృత అంశాలను తగ్గించే లక్ష్యాలతో అక్టోబర్ 2 నుంచి 31 వరకు ప్రత్యేక కార్యాచరణ 4.0 అమలుకు పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డీఏఆర్ పీజీ) మార్గదర్శకాలను విడుదల చేసింది. గ్రామీణాభివృద్ధి విభాగం తన పరిధిలోని స్వయంప్రతిపత్త సంస్థలకు ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది. అక్టోబరు 2 నుంచి 31 వరకూ స్వచ్ఛత, అపరిష్కృత విషయాల పరిష్కారానికి సంబంధించిన అంశాలు వాటిలో ఉన్నాయి.

గతేడాది గ్రామీణాభివృద్ధి విభాగం ప్రత్యేక కార్యాచరణ 3.0 (2023 అక్టోబరు 2 - 31) ద్వారా పలు కార్యకలాపాలు చేపట్టింది. వాటిలో భాగంగా అపరిష్కృతంగా ఉన్న ఎంపీలు, రాష్ట్ర ప్రభు త్వాలు, పీఎంఓ కార్యాలయం చేసిన సిఫారసులు, ప్రజా ఫిర్యాదులు, ప్రజా ఫిర్యాదుల అప్పీళ్లు, ఐఎంసీ విషయాల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టారు.

కార్యక్రమం పూర్తయ్యేనరికి పీఎంఓ, రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశాలు; ఐఎంసీ విషయాల్లో ఆ శాఖ 100 శాతం పరిష్కారాన్ని సాధించగలిగింది. కాగా, ఎంపీ నిర్దేశాల్లో 97.6%, ప్రజా ఫిర్యాదుల్లో 95.7%, ప్రజా ఫిర్యాదు అప్పీళ్లలో 94.2% పరిష్కారమయ్యాయి. కార్యాలయ స్థలాన్ని, ఉమ్మడి ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం; కార్యాలయ గదుల నిర్వహణ కోసం ఈ అవకాశాన్ని గ్రామీణాభివృద్ధి శాఖ సద్వినియోగం చేసుకుంది. ఈ కార్యాచరణ ద్వారా సాధించిన విజయాలను డీఏఆర్పీజీకి చెందిన ఎస్సీడీపీఎం పోర్టల్ లో కూడా అందుబాటులో ఉంచారు. ప్రత్యేక కార్యాచరణ ద్వారా చేసిన కృషిని సామాజిక మాధ్యమాల్లోనూ పోస్ట్ చేశారు.

విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందుకున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే శ్రీ ముఠా గోపాల్ గారు

47వ దీపకళ ఫ్రెండ్స్ అసోసియేషన్ జవహర్ నగర్ లో కొలువుదీరిన నాట్య విగ్నేశ్వరుని శ్రీ ముఠా గోపాల్ గారు దర్శించుకున్నారు అని సంస్థ అధ్యక్షుడు ఎస్టీ అశోక్ ఎస్టీ ప్రేమ్, సంఘ సభ్యులు హేమంత్ మని కృష్ణ రఘు రాజా సాయికుమార్, రమేష్ , కార్తీక్ తెలియజేశారు. ఎమ్మెల్యే గారితో పాటు ముచ్చ కుర్తి ప్రభాకర్, శంకర్ ముదిరాజ్ పాల్గొన్నారు

ప్రత్యేక ప్రచార ఉద్యమం 3.0లో భాగంగా 1346 ప్రజా ఫిర్యాదులను పరిష్కరించిన ఆయుష్ మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :పని ప్రదేశాన్ని మెరుగుపరచడంతో పాటు పరిసరాల పరిశుభ్రతను పరిరక్షించే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక ప్రచార ఉద్యమం 3.0ని ముందుకు తీసుకుపోవడంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ పురోగతిని సాధించింది. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం కోసం చేసిన సన్నాహాల్లో భాగంగా మంత్రిత్వ శాఖ గత నవంబరు నుంచి కిందటి నెల మధ్య కాలంలో వేర్వేరు అంశాలను గుర్తించి పరిష్కరించింది. వీటిలో పార్లమెంటు సభ్యులు సూచించిన 33 అంశాలు, పార్లమెంటులో ఇచ్చిన 18 హామీలు, 1346 ప్రజా ఫిర్యాదులు, 187 ప్రజా వినతులతో పాటు 765 ఫైల్ మేనేజ్‌మెంట్ పనులు, ఇవి కాక పరిసరాల పరిశుభ్రతకు సంబంధించిన ప్రచార ఉద్యమాలకు సంబంధించినవి మరో పదకొండు ఉన్నాయి.

పని ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోవడం, పని ప్రదేశంలో సమస్యల్ని పరిష్కరించడం ద్వారా చేస్తున్న పని- గొప్ప అనుభూతిని కలిగించేలా చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. మంత్రిత్వ శాఖ కు చెందిన కార్యాలయాల్లో అక్కర్లేని సామాన్లను తొలగించి, పరిశుభ్రతను పరిరక్షించడం అనే అంశాలకు ఈ ప్రచార ఉద్యమం పెద్దపీటను వేస్తున్నది. ఒక ఉత్తమమైన వాతావరణాన్ని పెంచి పోషిస్తూ, ఉద్యోగులు వారి పనితీరును మెరుగు పరచుకునేలా ఈ కార్యక్రమాలను రూపొందించారు.

ప్రస్తుతం ప్రత్యేక ప్రచార ఉద్యమం 4.0 కోసం నడుం బిగిస్తున్న మంత్రిత్వ శాఖ తన అధికారులందరు ఒక ప్రతిజ్ఞను స్వీకరించేటట్టు చేసి, అలా వారు ప్రతిన చేయడం ద్వారా స్వచ్ఛమైన, వ్యర్థాలకు తావు ఉండనటువంటి భారతదేశాన్ని ప్రోత్సహించాలని కంకణం కట్టుకొన్నది. ఈ ప్రచార ఉద్యమం సాగే కాలంలో లక్ష్యాలను సాధించడంలో సౌఖ్యం కోసం పాటుపడాలంటూ సీనియర్ అధికారులకు కార్యదర్శి శ్రీ వైద్య రాజేశ్ కోటేచా విజ్ఞప్తి చేశారు. రోజువారీ పురోగతిని పర్యవేక్షించే బాధ్యతను ఒక జట్టుకు అప్పగించారు. వేర్వేరు సంస్థలు, కౌన్సిళ్లు, వాటి ఆవరణలను, బస్ స్టేషన్లనూ, పార్కులను, హెర్బల్ గార్డెన్లనూ, జలాశయాలను ఇతర బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచేందుకు పూనుకొన్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయుష్ సమాజం సభ్యులతోపాటు, ఉన్నతాధికారులు ఆయుష్ భవన్ ను, ఆ భవనం చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా మార్చే పనిలో పాలుపంచుకొన్నారు. స్వచ్ఛత అభియాన్ మాదిరిగానే, ఆయుష్ మంత్రిత్వ శాఖ కూడా తన ఆధ్వర్యంలో అమలవుతున్న దేశ వ్యాప్త ప్రచార ఉద్యమంలో చురుకైన భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవాలని తన పరిశోధన మండళ్లనూ, జాతీయ సంస్థలనూ ఆదేశించింది.

పల్లకి సేవలో పాల్గొన్న చింతనిప్పు కృష్ణ చైతన్య

- వివిధ డివిజన్లో గణపయ్యకు ప్రత్యేక పూజలు

ఖమ్మం, సెప్టెంబర్ 13 : (నేటినిజం ప్రతినిధి): నగరంలోని పలు గణేష్ మండపాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. స్థానిక 41వ డివిజన్ లోని చెరువు బజార్లో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో విఘ్నేశ్వరుడికి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్, యువజన నాయకులు చింతనిప్పు కృష్ణచైతన్య స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు. స్థానిక 55వ డివిజన్లో నిర్వహించిన ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం, విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, యువ నేత చింతనిప్పు కృష్ణచైతన్య, 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ...గణేష్ ఉత్సవాలు యువతలో చైతన్యాన్ని, ఐకమత్యాన్ని నింపుతున్నాయన్నారు. గణేష్ నిమజ్జనం వరకు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో వేడుకలు నిర్వహించాలని కృష్ణ చైతన్య కోరారు.

స్వల్ప శ్రేణి క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన డీఆర్డీవో

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో), భారత నౌకాదళం సంయుక్తంగా సెప్టెంబర్ 12న ఒడిశా తీరంలోని చాందీపూర్ లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్) నుంచి వర్టికల్ లాంచ్ షార్ట్ రేంజ్ క్షిపణి (వీఎల్-ఎస్ఆర్ఎస్ఎఎం) ని విజయవంతంగా పరీక్షించింది. ఈ భూ ఆధారిత వర్టికల్ లాంచర్, ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగిస్తారు. ఈ క్షిపణి తక్కువ ఎత్తులో ఎగురుతూ, హైస్పీడ్ ఏరియల్ లక్ష్యాన్ని ఛేధిస్తుంది. చాందీపూర్ ఐటీఆర్‌లో పరీక్షించిన ఈ క్షిపణి విజయవంతంగా లక్ష్యాన్ని ఛేదించింది. ప్రాక్సిమిటీ ఫ్యూజ్, సీకర్ సహా ఆయుధ వ్యవస్థలో పలు నవీకరించిన అంశాలను ఈ క్షిపణి పరీక్షలో పరిశీలించారు. ఐటీఆర్ చాందీపూర్ లో నెలకొల్పిన రాడార్ ఎలక్ట్రో ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్, టెలిమెట్రీ వంటి వివిధ పరికరాల ద్వారా క్షిపణి వ్యవస్థ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించారు.

డీఆర్డీవో, భారత నావికాదళానికి చెందిన బృందాలను రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, ప్రశంసించారు. ఈ పరీక్ష వీఎల్-ఎస్ఆర్ఎస్ఎఎం ఆయుధ వ్యవస్థ విశ్వసనీయత, ప్రభావాన్ని పునరుద్ఘాటిస్తుందని పేర్కొన్నారు.

డీ ఆర్డీవో చైర్మన్, రక్షణ పరిశోధనాభివృద్ధి శాఖ కార్యదర్శి డాక్టర్ సమీర్ వి కామత్ ఈ పరీక్షలో పాలుపంచుకున్న అధికారులను అభినందించారు. ఈ వ్యవస్థ భారత నావికాదళ కార్యాచరణ సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుందని, శక్తిని రెట్టింపు పనిచేస్తుందని తెలిపారు.

ఆపరేషన్ బుడమేరు.. ఆక్రమణల గుర్తింపునకు సర్వే- సృజన

-జిల్లా యంత్రాంగం నివేదిక అందించాలని కోరిన ప్రభుత్వం
-వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్
-సర్వే నెంబర్లతో సహా వివరాలు సేకరించాలి
-క్షేత్రస్థాయిలో పర్యటించాలి
-భవిష్యత్ లో బుడమేరును ముంపు నుంచి రక్షించాలి
-ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలి
-రివ్యూ మీటింగ్ లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన

అమరావతి, సెప్టెంబర్ 13 :ఆపరేషన్ బుడమేరును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. సృజన అన్నారు. ఆక్రమణలను గుర్తించేందుకు తొలిదశలో తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం సర్వే, భూ రికార్డులు, నగరపాలక సంస్థ, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సృజన భేటీ అయ్యారు. భవిష్యత్ లో బుడమేరు వరద ముంపునకు గురికాకుండా ప్రభుత్వం ఆపరేషన్ బుడమేరును చేపట్టిందని.. ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి ఆక్రమణలను గుర్తించాలని ఆదేశించిందన్నారు. బుడమేరు ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టనుందన్నారు.

సర్వే, ల్యాండ్ రికార్డ్స్ పై ఇరిగేషన్, వీఎంసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. సర్వే నంబర్లతో సహా ఆక్రమణలపై పూర్తి నివేదికను సత్వరం సమర్పించాలన్నారు. ఇటీవల బుడమేరు పరీవాహక ప్రాంతంలో కురిసిన కుంభవృష్టితో ఊహించని విధంగా పెద్ద ఎత్తున దాదాపు 40వేల క్యూసెక్కుల వరద పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయన్నారు. పంట పొలాలు మునిగిపోయాయని, విజయవాడ నగరంలో రెండు లక్షలకు పైగా కుటుంబాలు తీవ్రనష్టాన్ని చవిచూశాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి దాదాపు పది రోజులకు పైగా కలెక్టరేట్‌లోనే ఉండి.. బుడమేరు గండ్లను పూడ్చడం, బాధితులను పరామర్శించి, పూర్తి సహాయ సహకారాలు అందించారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బుడమేరు ముంపునకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు ఆపరేషన్ బుడమేరును ప్రకటించారని.. ఈ నేపథ్యంలో బుడమేరు ఆక్రమణలపై నివేదికలను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం...!

- కాంగ్రెస్ నేత పరికపల్లి
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం, సెప్టెంబర్ 13 : (నేటినిజం ప్రతినిధి): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వైరా నియోజకవర్గంలోని పెద్దమునగాల గ్రామంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన 8మంది లబ్ధిదారులకు రూ. 4లక్షల 50వేలు విలువ చేసే చెక్కులను అందించారు. పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ...వైరా నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృషి చేస్తున్నారన్నారు. వైరా ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదుకుంటారని అభయమిచ్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ వనసేవకులు లింగాల భాస్కర్ ను పరామర్శించి ఆధైర్యపడవద్దు అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కంచు బీరయ్య, కాంగ్రెస్ మండల నాయకులు బైరం బాలరాజు, తలారి చందు, దాసరి వీరబాబు, సోల శ్రీను, మరికంటి ఎల్లయ్య, ముల్లగిరి రాజశేఖర్, ఉప్పతల ఎల్లయ్య, పసుపులేటి శ్రీను, షేక్ లాల్ జాని, వెంకటీ, సైదులు, అర్జున్, చిన్న బాబు, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

మిత్ర దేశాల మధ్య సహకారం, సమన్వయం, విశ్వాసాన్ని తరంగ శక్తి విన్యాసం బలోపేతం చేస్తుంది: రక్షణ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :'తరంగ శక్తి' పేరుతో దేశదేశాలతో కలిసి నిర్వహించే ఉమ్మడి విన్యాసాలు భాగస్వామ్య దేశాల మధ్య సహకారం, సమన్వయం, విశ్వాసాన్ని బలోపేతం చేసే ఒక ప్రయత్నంగా రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. ఈ భిన్నదేశాల ఉమ్మడి విన్యాసం రెండో దశలో- సందర్శకుల దినం సందర్భంగా జోధ్‌పూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రక్షణ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ ప్రసంగించారు. తరంగ శక్తి ద్వారా అన్ని భాగస్వామ్య దేశాలతో భారత రక్షణ సంబంధాలు మరింత బలోపేతమయ్యాయని, అవసరమైన సమయంలో అందరం కలిసి నిలుస్తామన్న విశ్వాసాన్ని అందరిలో నింపిందని అన్నారు.

అన్ని దేశాలూ ఐక్యంగా ముందుకు సాగడాన్ని భారత్ విశ్వసిస్తుందన్న రక్షణ మంత్రి పరస్పర సహజీవనం, సహకారంపై భారత దార్శనికతను పునరుద్ఘాటించారు. "సంకీర్ణ, భారీ విన్యాసాల సమయంలో విభిన్న పని సంస్కృతులు, వాయు పోరాట అనుభవాలు, యుద్ధ పోరాట సూత్రాల నేపథ్యమున్న సైనికులు పరస్పరం అనేక అంశాలు నేర్చుకుంటారు" అని రక్షణ మంత్రి అన్నారు.

"భారత వాయు సేన సాధించిన ఘన విజయాలను ఆనందంగా పంచుకునేందుకు అవకాశం రావడం ఈ విన్యాసాల్లోని ప్రముఖమైన అంశం. వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఘన విజయాలు మాత్రమే కాకుండా, మన సాయుధ బలగాలకు ప్రపంచంలో అతి శక్తిమంతమైన సేనల్లో ఒకటిగా గుర్తింపు లభించడం గర్వకారణం" అని రక్షణ మంత్రి అన్నారు. "స్వాతంత్ర్యం వచ్చే నాటికి భారత వైమానిక దళంలో రెండు రకాల విమానాలతో కూడిన ఆరు సైనిక విభాగాలు మాత్రమే ఉన్నాయి. యుద్ధ సామగ్రి కూడా పాతది. అది పరిమిత సంఖ్యలోనే ఉంది. కానీ నేడు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ, ఆధునిక యుద్ధ విమానాలు, అధునాతన పరికరాలతో భారత వైమానిక దళ స్వరూపమే మారిపోయింది" అని రక్షణ మంత్రి అన్నారు.

ఫ్రెంచ్ కంపెనీ సఫ్రాన్ హెలికాప్టర్ ఇంజిన్స్, హిందుస్థాన్ ఏరో నాటిక్స్ ఇటీవల భాగస్వామ్యం కుదుర్చుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ- ఆయుధాలు, పరికరాల దిగుమతి దారుగానే ఉన్న మనం నేడు 90 దేశాలకు ఆయుధాలు, సామగ్రిని ఎగుమతి చేసే దేశంగా ఎదిగామని రక్షణ మంత్రి అన్నారు. "ఆయుధాలు, విమానాల తయారీ దేశీయీకరణ దిశగా మన రక్షణ రంగం బలమైన అడుగులు వేసింది. తేలికపాటి యుద్ధ విమానాలు, సెన్సార్లు, రాడార్ల తయారీలో, ఎలక్ట్రానిక్ యుద్ధ నిర్వహణలో నేడు మనం చాలా వరకు స్వయం సమృద్ధిని సాధించాం" అని కూడా పేర్కొన్నారు. సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ కూడా తరంగ శక్తి ప్రత్యేక అతిథుల దినోత్సవంలో పాల్గొన్నారు. సైనిక దళాల ప్రధానాధికారి (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్, వాయుసేన ప్రధానాధికారి (సీఏఎస్) ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, ప్రధాన సైనికాధికారి (సీవోఏఎస్) జనరల్ ఉపేంద్ర ద్వివేది, నౌకాదళ ప్రధానాధికారి (సీఎన్ఎస్) అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి, మిత్ర దేశాల సీనియర్ మిలిటరీ అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

రోడ్ల మరమ్మతులపై దృష్టి పెట్టండి.. అధికారులకు చంద్రబాబు ఆదేశం ..

అమరావతి, సెప్టెంబర్ 13 : వర్షాలు.. వరదలతో ధ్వంసమైన రోడ్ల మరమ్మతులపై దృష్టి సారాలించాలని ఆదేశించారు ముఖ్యమంత్రి చంద్రబాబు . అమరావతి సచివాలయంలో నేడు ఆయన జు ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ, వరదలకు ధ్వంసమైన రోడ్ల మరమ్మత్తులపై దృష్టి సారించాలన్నారు.. మొత్తం ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బ తిన్నాయనే విషయంపై ఆరా తీశారు.. దీనికి రాష్ట్రవ్యాప్తంగా 4 వేల కిలో మీటర్లకు పైగా రోడ్లు దెబ్బ తిన్నాయన్న సీఎం దృష్టికి తీసుకెళ్లారు అధికారులు.. దీంతో ప్రాధాన్యాతల వారీగా దెబ్బతిన్న రోడ్లకు రిపేర్లు చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు..

వాహన క్లెమ్ లు త్వరగా సెటిల్ చేయండి..

అనంతరం వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్టం అంచనా కార్యక్రమంపై రివ్యూ నిర్వహించారు సీఎం. అది ముగిసిన వెంటనే విజయవాడ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు.. . వరద బాధితుల సాయంలో భాగంగా బ్యాంకర్లు, ఇన్స్యూరెన్స్ ఏజెన్సీల ప్రత

దశాబ్ది కాలంలో పరిశుభ్రత విషయంలో చోటు చేసుకున్న మార్పులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :తాగునీరు, పారిశుద్ధ్య విభాగం (డీడీడబ్ల్యూఎస్).. గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంఓహెచ్‌యూఏ) చేపట్టనున్న స్వచ్ఛతా హై సేవ (ఎన్‌హెచ్‌ఎన్) 2024కు సంబంధించి రేపు దిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో ముందస్తు కార్యక్రమం(కర్టెన్ రైజర్ ఈవెంట్) నిర్వహించనున్నారు. స్వచ్ఛభారత్ మిషన్ పదో వార్షికోత్సవం, స్వచ్ఛతా హై సేవా కార్యక్రమం 7వ ఏట అడుగుపెడుతోన్న ప్రస్తుత తరుణంలో జరుగుతోన్న ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా చెప్పుకోవచ్చు.

స్వచ్ఛతా హై సేవ 2024 ఇతివృత్తం "స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత". దేశమంతటా పరిశుభ్రతకు సంబంధించిన కార్యకలాపాల్లో సమష్టి కార్యాచరణ, పౌరుల భాగస్వామ్యాన్పూర్తిని పునరుద్ధరించేందుకు ఎస్‌హెచ్‌ఎస్ తోడ్పాటు అందిస్తుంది. సమాజం మొత్తాన్ని పరిగణనలోకి తీసుకునే విధానంతో కింది మూడు ప్రధాన అంశాలపై ఆధారపడి ఈ కార్యక్రమం కొనసాగనుంది:

లక్షిత పరిశుభ్రత ప్రాంతాల(సీటీయూలు) – శ్రమదానం కార్యకలాపాలు: నిర్దిష్ట లక్షిత ప్రాంతాల్లో నిర్ణీత వ్యవధిలోగా స్వచ్ఛత దిశగా తేవాల్సిన మార్పులు, పూర్తి పరిశుభ్రతపై దృష్టి.

స్వచ్ఛతలో ప్రజల సామూహిక భాగస్వామ్యం – ప్రజల భాగస్వామ్యం, అవగాహన, సిఫారసు: వివిధ భాగస్వామ్య కార్యక్రమాల ద్వారా పరిశుభ్రతకు సంబంధించి కార్యకలాపాలలో ప్రజలను నిమగ్నం చేయడం.

సఫాయి మిత్ర సురక్షా శిబిరాలు: పారిశుద్ధ్య కార్మికుల విషయంలో ముందస్తు ఆరోగ్య పరీక్షలు, సామాజిక భద్రతను అందించడం.

కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలు, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మనోహర్ లాల్.. జల్ శక్తి మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ సీ.ఆర్.పాటిల్.. గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ తోఖాన్ సాహు..డీడీడబ్ల్యూఎస్, ఎంఓహెచ్‌యూఏ, ఎంఓఆర్‌డీ, ఎంఓపీఆర్ కార్యదర్శులు ఈ ముందస్తు కార్యక్రమంలో పాల్గొననున్నారు. సహాయ మంత్రులు, పట్టణాభివృద్ధి, పారిశుద్ధ్యం, పీఆర్‌డఆర్‌డీ కార్యదర్శులతో పాటు మిషన్ డైరెక్టర్లు, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు కూడా భౌతికంగా లేదా ఆన్‌లైన్ ద్వారా హాజరుకానున్నారు. జాతీయ పారిశుద్ధ్య మిషన్‌కు వెన్నెముకగా నిలిచే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, భాగస్వాములు, కార్పొరేట్లు, పౌరులు ఈ కార్యక్రమంలో త్వరలో చేపట్టనున్న ఎస్‌హెచ్‌ఎస్‌పై పాత్రికేయ సమావేశం నిర్వహించనున్నారు.

ఎస్‌హెచ్‌ఎన్ 2024 లోగో ఆవిష్కరణ, అందులోని ప్రధాన కార్యక్రమాల ఆవిష్కరణ ఇక్కడ జరగనున్నాయి.

స్వచ్ఛ భారత్ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హై సేవ 2024 జరగనుంది. పౌరులు, భాగస్వాములు ఇతరులందరూ చురుగ్గా పాల్గొనే అవకాశాన్ని ఈ కార్యక్రమం అందిస్తోంది. పరిశుభ్రతను కాపాడటానికి, మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడానికి, స్వచ్ఛతను ఒక జీవన విధానంగా మార్చడానికి మనందరం సమష్టిగా ప్రతిజ్ఞ చేద్దాం.

రంగీన్ మచ్లీ యాప్‌ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లాలన్ సింగ్ ఈరోజు భువనేశ్వర్ లోని ఐసిఏఆర్ -సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్ (ఐసిఏఆర్-సిఐఎఫ్ఏ)లో "రంగీన్ మచ్లి" మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్వై) మద్దతుతో ఐసిఏఆర్-సిఐఎఫ్ఏ ఈ యాప్ ను అభివృద్ధి చేసింది. ఈ యాప్ అలంకార మత్స్య రంగంలో పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించారు. అభిరుచి గలవారు, అక్వేరియం దుకాణ యజమానులు, చేపల పెంపకందారులకు కీలకమైన వనరులను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి సహాయ మంత్రి శ్రీ జార్జ్ కురియన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ తన ప్రసంగంలో, అలంకార మత్స్య రంగం వల్ల పెరుగుతున్న ప్రాముఖ్యతను వివరించారు. మంత్రిత్వ శాఖ దాని అభివృద్ధికి బలమైన ప్రాధాన్యతనిస్తోందని, ఉపాధిని కల్పన, ఆర్థిక వ్యవస్థకు దోహదపడే రంగం సామర్థ్యాన్ని గుర్తించిందని పేర్కొన్నారు. దేశంలో అక్వేరియం అభిరుచిని మరింత విస్తృతంగా ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు.

ప్రసిద్ధ అలంకార చేప జాతులకు సంబంధించిన సమాచారాన్ని "రంగీన్ మచ్లి" యాప్ ఎనిమిది భారతీయ భాషలలో అందిస్తుంది, విస్తృత స్థాయిలో ఈ సమాచారం అందుబాటులో ఉంటుంది. అభిరుచి గలవారు చేపల సంరక్షణపై మార్గదర్శకత్వం కోరుతున్నా లేదా రైతులు తమ జాతులను వైవిధ్యపరచాలని చూస్తున్నా, యాప్ సంరక్షణ, పెంపకం, నిర్వహణ పద్ధతులపై సమగ్ర వివరాలను అందిస్తుంది. దాని ముఖ్య లక్షణాలలో ఒకటి "అక్వేరియం షాప్‌లను కనుగొనండి" సాధనం. దీని ద్వారా సమీపంలోని అక్వేరియం దుకాణాలు ఎక్కడున్నాయో తెలుసుకోవచ్చు. స్థానిక వ్యాపారాలను ప్రోత్సహిస్తుంది. అలంకారమైన చేపలు, అక్వేరియం సంబంధిత ఉత్పత్తులకు విశ్వసనీయమైన వనరులతో వినియోగదారులను కనెక్ట్ చేస్తుంది.

దీనితో పాటు అలంకార చేపల పరిశ్రమలో కొత్తగా వచ్చిన వారికి, నిపుణులకి యాప్‌లో విద్యా మాడ్యూల్స్ ఉన్నాయి. "అక్వేరియం కేర్ లో మౌలిక విషయాలు'' అనే మాడ్యూల్, అక్వేరియంల రకాలు, చేపలు, నీటి వడపోత, లైటింగ్, ఫీడింగ్, రోజువారీ నిర్వహణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది, అయితే "అలంకార ఆక్వాకల్చర్" మాడ్యూల్ వివిధ అలంకారమైన చేపల పెంపకంపై దృష్టి పెడుతుంది.

విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి..

అమరావతి, సెప్టెంబర్ 13 :ముఖ్యమంత్రి బందోబస్తు విధుల కోసం వచ్చిన ఒక కానిస్టేబుల్ గుండెపోటుతో మరణించారు. సీఎం ఎస్కార్ట్ వాహనంలో విధులు నిర్వహించడానికి వచ్చిన ఒక ఏఆర్ కానిస్టేబుల్ గుండెపోటుతో మరణించాడు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన కోసం వస్తున్న సీఎం చంద్రబాబు విధి నిర్వహణ కోసం వచ్చిన ఏఆర్ కానిస్టేబుల్ చంద్రానాయక్ (పీసీ 3570) గుండెపోటుతో మరణించాడు.

విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విధినిర్వహణలో ఉండగా గుండెపోటు రావడంతో తక్షణమే స్పందించిన తోటి సిబ్బంది ఆంధ్ర హాస్పిటల్ కు వైద్య చికిత్స కోసం తరలించారు. నీఆర్పీ చేసినా ప్రయోజనం లేకపోవడంతో అప్పటికే మృతిచెందినట్లుగా ఆంధ్ర హాస్పటల్ వైద్యులు ధ్రువీకరించారు. సీఎం కాన్వాయ్ ఎస్కార్ట్ వాహనంలో డ్యూటీ నిమిత్తం వచ్చి, తమ సహచరుడు మృతి చెందడం బాధాకరంగా ఉందని తోటి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చేయండి

– ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల పోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు



ఖమ్మం, సెప్టెంబర్ 13 : (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ఖమ్మం నగరంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకా రుల పోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు మాట్లాడుతూ ...తెలంగాణ ఉద్యమకారుల ఫారం ఆధ్వర్యంలో తెలంగాణలో అన్ని జిల్లాల చైతన్య యాత్రలో భాగంగా హైదరాబాద్ ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో విజయవంతంగా ముగించుకొని దక్షిణ తెలంగాణ చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 15,16 తేదీలలో జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా 15వ తారీకు మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు.

ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి 250చదరపు గజాల స్థలం, పెన్షన్ 25వేల రూపాయలు, ఉద్యమకారుల గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు ఉద్యమకాల సంక్షేమ బోర్డుకు పదివేల కోట్లు బడ్జెట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. దీనితోపాటు ఈనెల 27వ తేదీన సికింద్రాబాద్ హరి హర కళ భవనంలో ఉద్యమకారులందరికీ సన్మానం, గుర్తింపు కార్డులను జారీ చేయడం జరుగుతుందని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని ఈ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి, రాష్ట్ర నాయకురాలు రాచమల్ల ఉమా యాదవ్, పగడాల నరేందర్, లింగన బోయిన సతీష్, భూక్య రాంబాబు నాయక్, పేల్లూరు విజయ్ కుమార్, భట్టు రాజేంద్ర నాయక్, కామని అనంతలక్ష్మి, తదితరులున్నారు.

పారిస్ పారాలంపిక్స్‌లో అద్భుత ప్రదర్శన చేసిన భారత పారా అథ్లెట్లకు సత్కారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :పారిస్ పారాలంపిక్ గేమ్స్‌లో అద్భుత ప్రదర్శన చేసిన భారత పారా-అథ్లెట్లను ఘనంగా సత్కరించారు. కేంద్ర యుజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి శ్రీమతి రక్షా నిఖిల్ ఖడ్సే, సహజ వాయువు శాఖ కార్యదర్శి శ్రీ పంకజ్ జైన్, ఇండియన్ ఆయిల్ చైర్మన్, డైరెక్టర్ (మార్కెటింగ్) శ్రీ వి. సతీష్ కుమార్ సహా పలువురు సీనియర్ ప్రభుత్వ అధికారులు, పీసీఐ నాయకత్వం సమక్షంలో ఈ సత్కార కార్యక్రమం జరిగింది.

ఇటీవల ముగిసిన పారిస్ పారాలింపిక బ్స్‌లో, భారత్ 7 స్వర్ణాలు, 9 రజతాలు అలాగే 13 కాంస్యాలతో రికార్డు స్థాయిలో 29 పతకాలను సాధించింది. ఇది అత్యుత్తమ పారాలింపిక్ ప్రదర్శనగా నిలిచింది. అక్టోబర్ 2023 నుంచి పారా అథ్లెట్ల బృందానికి మద్దతునందిస్తూ వారికి సాధికారత కల్పించడంలో ఇండియన్ ఆయిల్, పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా (పీసీఐ) భాగస్వామ్యం కీలక పాత్ర పోషించింది.

యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి శ్రీమతి. రక్షా నిఖిల్ ఖడ్సే అథ్లెట్లను కొనియాడుతూ, "భారత పారా అథ్లెట్లు మరోసారి ప్రపంచ వేదికపై తమ అసాధారణ ప్రతిభను ప్రదర్శించి, తరువాతి తరానికి స్ఫూర్తిగా నిలిచారు. ఈ అథ్లెట్లకు ఇండియన్ ఆయిల్ అందించిన సహకారం ప్రశంసనీయం. దేశ క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించడంలో కార్పొరేట్ భాగస్వామ్యాల శక్తిని ఇది ప్రతిబింబిస్తుంది." అన్నారు.

సహజ వాయువు శాఖ కార్యదర్శి శ్రీ పంకజ్ జైన్ మాట్లాడుతూ, అథ్లెట్ల అద్భుత ప్రదర్శనను ప్రశంసించారు. ప్రస్తుతం చమురు కంపెనీలు అందిస్తున్న మద్దతును మరింత విస్తరించాల్సిన అవసరాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. పారా అథ్లెట్ల కోసం నెలవారీ ఉపకార వేతనాలు, వైద్య బీమాతో పాటు వారికి అవసరమైన క్రీడా సామాగ్రిని అందించడం ద్వారా ఇండియన్ ఆయిల్ మరింత సహకారం అందించనున్నట్లు ఆయన ప్రకటించారు.

ఇండియన్ ఆయిల్ చైర్మన్, డైరెక్టర్ (మార్కెటింగ్) శ్రీ వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, అథ్లెట్ల విజయాలు దేశానికి గర్వకారణం అన్నారు. అలాగే "ఈ చారిత్రాత్మక ప్రదర్శన మన పారా అథ్లెట్ల దృఢ చిత్తానికి, సంకల్ప బలానికి నిదర్శనం. ఈ అద్భుతమైన ప్రయాణంలో ఇండియన్ ఆయిల్ వారికి మద్దతు ఇచ్చినందుకు గర్వంగా ఉంది. వారు అడ్డంకులను ఎదుర్కొంటూ లక్ష్య సాధనలో విజయవంతంగా ముందుకు సాగుతున్న క్రమంలో మేము వారికి అండగా ఉండేందుకు కట్టుబడి ఉన్నాము." అని తెలిపారు.

పీసీఐ అధ్యక్షులు దేవేంద్ర ఝుఝారియా మాట్లాడుతూ, "నా ఆటగాళ్లు నన్ను విశ్వసిస్తున్నారు అలాగే మేము ఇప్పటికే మా తదుపరి పోటీలకు సిద్ధమవుతున్నాం. మా అథ్లెట్ల అత్యుత్తమ ప్రదర్శనలో ఇండియన్ ఆయిల్ మద్దతు అత్యంత కీలకమైనది. ఈ భాగస్వామ్యం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే శక్తిని, బలాన్ని అలాగే దృఢ సంకల్పాన్ని అందించింది.

దేశంలో క్రీడలను ప్రోత్సహించడంలో ఇండియన్ ఆయిల్ పోషిస్తున్న కీలక పాత్రను ప్రధానంగా ప్రస్తావిస్తూ, అథ్లెట్లకు సాధికారత కల్పించడం, ఆయా విభాగాల్లో వారి ప్రతిభను మెరుగుపరచడం ద్వారా క్రీడల్లో అగ్రగామి కావాలన్న భారత ప్రజల కల సాకారానికి మద్దతు ఇవ్వడానికి ఇండియన్ ఆయిల్ నిరంతరం నిబద్ధతతో కృషి చేస్తుందన్నారు.

ప్రాంతీయ భాషల్లో ఉచిత ఆన్ లైన్ శిక్షణ:..ఐటీఐ విద్యార్థుల కోసం ఎన్ఐఎంఐ యూట్యూబ్ చానళ్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :వృత్తి విద్యను మరింత అందుబాటులోకి తేవడానికి ముఖ్య శిక్షణ సంచాలక కార్యాలయం (డీజీటీ), నైపుణ్యాభివృద్ధి– ఔత్సాహిక పారిశ్రామిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ బోధన మాధ్యమ సంస్థ (ఎన్ఐఎంఐ) యూట్యూబ్ చానళ్లను ప్రారంభించింది. ఈ డిజిటల్ కార్యక్రమం దేశంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థల (ఐటీఐ) నైపుణ్యాలకు సంబంధించి లక్షలాది మంది అభ్యాసకులకు అత్యుత్తమ నాణ్యతతో కూడిన శిక్షణను వీడియోల ద్వారా అందిస్తుంది. తొమ్మిది భాషల్లో ఇది అందుబాటులో ఉంటుంది.

ఇంగ్లిష్, హిందీ, తమిళం, బెంగాలీ, మరాఠీ, పంజాబీ, మలయాలం, తెలుగు, కన్నడ భాషల్లో కొత్త చానళ్లు అందుబాటులో ఉంటాయి. ఉచితంగా, సులభంగా అందుబాటులో ఉండే సాంకేతిక వనరుల ద్వారా సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంలో అభ్యాసకులకు సహాయపడడం వీటి లక్ష్యం. ప్రతీ చానల్ లో శిక్షణ పాఠాలు, నైపుణ్య ప్రదర్శనలు, ప్రయోగాత్మక పాఠాలు ఉంటాయి. నేటి శిక్షణ విధానానికి తగినట్టుగా ఆ రంగాల్లో నిపుణుల ద్వారా వాటిని రూపొందిస్తారు.

తొమ్మిది ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పాఠ్యాంశాలు అందుబాటులో ఉంటాయి.

తయారీ, ఎలక్ట్రానిక్స్, ఐటీ వంటి రంగాల్లో అత్యుత్తమ నాణ్యతతో కూడిన బోధన సామగ్రి.

ఎప్పటికప్పుడు నవీకరించిన సమాచారం ద్వారా, తాజా పారిశ్రామిక నైపుణ్య అంశాలను అభ్యాసకులకు తెలియపరచడం.

ఎన్ఐఎంఐ ప్రస్తుత కార్యక్రమం జాతీయ నైపుణ్యాభివృద్ధి మిషన్, నూతన విద్యా విధానం లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. వృద్ధి చెందుతున్న పరిశ్రమలకు దోహదపడేలా శిక్షణ అందించడం ద్వారా భారతీయ శ్రామిక శక్తిని భవిష్యత్తు కోసం సిద్ధం చేయడం దీని లక్ష్యం.

వృత్తి విద్యలో పరివర్తన తేవడంలో డిజిటల్ వేదికలు కీలకపాత్ర పోషిస్తాయని విశ్వసిస్తున్నట్టు ఎన్ఐఎంఐ అధికారి ఒకరు పేర్కొన్నారు. ''పలు భాషల్లో పాఠ్యాంశాలను అందించడం ద్వారా, విద్య దేశ నలుమూలలకూ చేరేలా చూస్తున్నాం. తద్వారా అభ్యసనను సమ్మిళితం చేయడంతో పాటు, ఆవశ్యకమైన పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలను సాధించేలా అభ్యాసకులను సాధికారులను చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

తమకు కావాల్సిన ప్రాంతీయ ఛానళ్లను సబ్ స్క్రైబ్ చేసుకోవడం ద్వారా, నవీకృత సమాచారంతో తాజా పాఠ్యాంశాలను పొందేలా ఐటీఐ విద్యార్థులు, బోధకులు, నైపుణ్య ఔత్సాహికులను ఎన్ఐఎంఐ ప్రోత్సాహిస్తుంది.

మరింత సమాచారం కోసం ఎన్ఐఎంఐ వెబ్ సైట్ ను సందర్శించవచ్చు లేదా ఎన్ఐఎంఐ డిజిటల్ చానల్ ను యూట్యూబ్ లో సబ్ స్క్రైబ్ చేసుకోవచ్చు.

2025 పద్మ పురస్కారాల నామినేషన్లకు చివరి తేదీ సెప్టెంబరు 15

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :వచ్చే గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించే పద్మ పురస్కారాల కోసం నామినేషన్లు/సిఫార్సులు మే 1న ప్రారంభమయ్యాయి. పద్మ పురస్కారాలకు నామినేషన్లకు చివరి తేదీ సెప్టెంబరు 15. పద్మ పురస్కారాలకు సంబంధించి నామినేషన్లు/సిఫార్సులను రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ (https://awards.gov.in) ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తారు.

పైన పేర్కొన్న పోర్టల్ లో సూచించిన విధానంలో నామినేషన్/సిఫార్సు చేయాలనుకున్న వ్యక్తి వివరాలతో పాటుగా 800 పదాలకు మించకుండా ఆ వ్యక్తి విశిష్టతను, సంబంధిత రంగం/విభాగంలో సాధించిన విజయాలు/సేవను స్పష్టంగా వివరించాలి.

వినాయకుని సేవలో దయాకర్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం, సెప్టెంబర్ 13 : (నేటినిజం ప్రతినిధి): కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని కొత్త కాలనీ సెంటర్లో గణపతి నవరాత్రి ఉత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏడవ రోజు అయిన శుక్రవారం నాడు జరిగిన విశేష పూజలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్-అన్నపూర్ణ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి పూజానంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్, తుంబురు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రకృతి ప్రతిరూపమే వినాయక రూపమని, ప్రకృతిలోని మట్టి ద్వారా తయారు చేసిన గణపతి రూపంలో మళ్లీ ప్రకృతిలోనే నీటిలో నిమజ్జనం చేస్తున్నామని, ఇందులోనే నిగూఢమైన ఆధ్యాత్మికత దాగున్నదని, ప్రకృతిని పరిసర ప్రాంతాలను, స్నేహితులను బంధువులను, సాటి మనుషులను కులాలు, మతాలు రాజకీయాల కతీతంగా ప్రేమించాలని పిలుపునిచ్చారు. గతంలో 1893లో మహా రాష్ట్రలోని పూణేలో గణేష్ నవరాత్రు ల మండపాలు స్వాతంత్ర పోరాట యోధుడు గోపాలకృష్ణ గోఖలే ఆధ్వర్యంలో నాటి పాలకులైన బ్రిటిష్ వారిని పారిద్రోలటానికి యువతను ఐక్యం చేయడానికి, పోరాట స్ఫూర్తి కలిగించడానికి ప్రారంభించడం జరిగిందని, శుక్రవారం ప్రతి ఊరిలో ప్రతి వీధిలో వినాయకుడు విశేష పూజలు అందుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో విశేష పూజలో వేలాది మంది పాల్గొని తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్కెపతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మాజీ సర్పంచ్ కస్తూరి, కొమ్మినేపల్లి మత్స్య శాఖ సహకార సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు,మేకపోతుల మహేష్, మైనారిటీ నాయకులు ఎస్.కె. రబ్బాని పాషా, ఎల్ హెచ్ పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, గుగులోతు రవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య, బండి ఉపేందర్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, జలగం శ్రీను, బానోతు లక్ష్మ, బొమ్మగాని పిచ్చయ్య, చల్ల నాగేశ్వరరావు, తురక భిక్షం, దేరంగుల తిరుపయ్య, బాదావత్ నాగరాజు, రాయల నాగ శంకర్, గొడుగు సాయి, బానోతు

ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణాలకు రక్షణ ఏది..

–డాక్టర్లపై దాడులను అరికట్టాలి
–జిల్లా కేంద్రంలో వైద్యుల భారీ నిరసన ర్యాలీ

కరీంనగర్, సెప్టెంబర్ 13 : ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణాలకు రక్షణ లేదని, భయపడుతూ రోగులకు వైద్యం అందించే ధీనస్థితిలో ఉన్నామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు. పెద్దపల్లి సిద్దార్థ పిల్లల ఆసుపత్రి ఫర్నీచర్ ధ్వంసం చేసి ఆసుపత్రి వైద్యుడు కొక్కుల రాజేష్ పై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో ఐఎంఏ కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఐఎంఏ నాయకులు పాల్గొని జిల్లా కేంద్రంలో ప్రైవేటు వైద్యులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ కమాన్ చౌరస్తా వరకు నిర్వహించి రాజీవ్ రహదారిపై మానవహారం చేపట్టి నిరసన తెలియజేశారు.

ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని సిద్దార్థ పిల్లల ఆసుపత్రి వైద్యుడు కొక్కుల రాజేష్ పై హత్యాయత్నానికి పాల్పడ్డ అమానవీయ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైద్యులమే కానీ దేవుళ్లం కాదని, వైద్య వృత్తిని దైవంగా భావించే వైద్యులు కావాలని నిర్లక్ష్య వైఖరితో వైద్యం చేయమన్నారు. ఖదీర్-రేష్మా దంపతుల కూతురు నబియా అనారోగ్యానికి గురై మృతి చెందిందని డాక్టర్ నిర్లక్షంతో జరిగిన ఘటన కాదన్నారు. వైద్యుల తప్పిదంతో ఘటనలు జరిగితే చట్టప్రకారం శిక్షపడేలా వ్యవహరించాలే తప్ప దాడులు చేయడం సరైన విదానం కాదన్నారు.

మృతురాలి బంధువులు నడిరోడ్డుపై ప్రజలు చూస్తుండగా మారణాయుధం పట్టుకుని డాక్టర్ కొక్కుల రాజేష్ ను వెంబడిస్తూ హత్యాయత్నానికి పాల్పడడం ఆటవిక చర్య అన్నారు. ప్రాణాలు పోసే వైద్యుల ప్రాణాలు తీస్తామంటూ వెంటపడి చంపాలనుకోవడం సభ్య సమాజంలో సిగ్గుచేటన్నారు. నేడు ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులపై ఇటువంటి దాడులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ఆసుపత్రి డాక్టర్లు, మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రెండు రోజులు అందుబాటులో నైట్ సర్వీస్ !

హైదరాబాద్, సెప్టెంబర్ 13 :గణేష్ నిమజ్జనం సందర్భంగా.. దక్షిణ మధ్య రైల్వే ఈ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ లో సెప్టెంబర్ 17, 18 తేదీల్లో వినాయక నిమజ్జనం నిర్వహించనున్న నేపథ్యంలో.. నిమజ్జన వేడుకలను చూసేందుకు వీలుగా ఆ రెండు రోజుల పాటు రాత్రి పూట కూడా ఎంఎంటీఎస్ ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక సర్వీసులు ఉదయం 4 గంటల వరకు ఈ నడవనున్నాయి.

17వ తేదీ రాత్రి 11 గంటల 10 నిమిషాలకు హైదరాబాద్ – లింగంపల్లి,

17వ తేదీ రాత్రి 11 గంటల 50 నిమిషాలకు సికింద్రాబాద్ – హైదరాబాద్ కు,

18 వ తేదీని అర్ధరాత్రి 12 గంటల 10 నిమాషాలకు లింగం పల్లి – ఫలక్‌నుమా,

18 తేదీ రాత్రి 12 గంటల 30 నిమిషాలకు హైదరాబాద్ – లింగంపల్లికి,

18 వ తేదీ ఉదయం 1గంట 50 నిమిషాలకు లింగంపల్లి – హైదరాబాద్,

18వ తేదీన రాత్రి 02:20 గంటలకు ఫలక్‌నుమా – సికింద్రాబాద్,

18వ తేదీన రాత్రి 03:30 గంటలకు హైదరాబాద్ – సికింద్రాబాద్,

18వ తేదీన ఉదయం 04:00 గంటలకు సికింద్రాబాద్ – హైదరాబాద్ కు ఈ రైలు సర్వీసులు నడుస్తాయి.

మల్లు నందినిని కలిసిన చల్లా ప్రవీణ్

ఖమ్మం, సెప్టెంబర్ 13 : (నేటినిజం ప్రతినిధి): ఖమ్మంలో డిప్యుటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన యువ నాయకుడు చల్లా ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ గురించి చల్లా ప్రవీణ్ ని అడిగి తెలుసుకున్నారు.

బొగ్గు తవ్వకాలు అంతం చేద్దాం.. రవి రెబ్బాప్రగడ

అమరావతి, సెప్టెంబర్ 13 :ఆసియాలో బొగ్గును అంతం చేయడానికి కొత్త ఉత్సాహంతో, వేగవంతమైన ప్రచార ప్రయత్నాన్ని ప్రారంభిద్దామని మైన్స్ మినరల్స్ అండ్ ప్యూపెల్స్ జాతీయ చైర్పర్సన్ రెబ్బాప్రగాడ రవి పేర్కొన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బొర్రా గుహలు, కటికి, అరకు పర్యాటక ప్రాంతాల్లో బొగ్గు తవ్వకాలు ఆపాలి, భూగర్భలో ఉన్న ఇంధన వనరల వెలికితీత తగ్గించాలి, సోలార్ వినియోగం పెంచాలి, ప్రతిపోటా విండ్ పవర్ ప్లాంట్స్, మైక్రో హైడల్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని ప్లే కార్డులు పట్టుకొని భారీ ర్యాలీ చేశారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో చైర్ పర్సన్ మాట్లాడుతూ? అభివృద్ధి చెందుతున్న దేశాలు చైనా, భారత్, ఇండోనేసియా, జపాన్, తాయిలాండ్, ఫిల్పియునిస్, వియోత్నం వంటి దేశాల్లో బొగ్గు తవ్వకాలు ఎన్నో మంజూరై ఉన్నాయని, వాటిని తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ప్రయత్నాన్ని 2024 ఈనెల 13న ఆసియా చర్యా దినంగా ప్రారంభించిందన్నారు. బొగ్గు తవ్వకాలు అంతం చేద్దాం అనే లక్ష్యాన్ని సాధిద్దామనే నినాదంతో కార్యక్రమం చేపట్టామన్నారు. తాము చేపట్టే ఈ చర్యలు ప్రభుత్వాలకు, ప్రజానంస్థలకు, ప్రైవేట్ ఫైనాన్సియర్లకు, కార్పొరేషన్లకు కోల్‌ను అంతం చేయాలని, కొత్త కోల్ ప్రాజెక్టులను తక్షణమే నిలిపివేసి, ప్రస్తుతం ఉన్న కోల్‌ను వేగంగా తగ్గించాలని బలమైన సందేశాన్ని పంపాలనే తమ ముఖ్య ఉద్దేశమన్నారు. బొగ్గుకు వ్యతిరేకంగా చేసిన ఏళ్ల తరబడి పోరాటాలు, ప్రచారాలు ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ముఖ్యమైన విజయాలను సాధించాయన్నారు. గత రెండు దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా నిర్వహణలో ఉన్న బొగ్గు సామర్థ్యం, వినియోగంలో తగ్గుదల కనిపించిందని పేర్కొన్నారు.

అయితే ఇప్పుడు కోల్ మళ్లీ పుంజుకుంటోందన్నారు. 2023లో ప్రపంచవ్యాప్తంగా 69.5జీ. డబ్ల్యూ సామర్థ్యం ఉన్న కోల్ శక్తిని ఆన్‌లైన్‌లోకి తెచ్చారు, 2016 తర్వాత ఉన్నత స్థాయి పెరుగుదల నమోదైందని స్పష్టం చేశారు. నిర్మాణం ముందు దశలో ఉన్న మొత్తం గ్లోబల్ సామర్థ్యం కూడా 2023లో 6శాతం పెరిగిందన్నారు.. కొత్త బొగ్గు తిరిగి ఉద్భవించే ప్రమాదాన్ని అడ్డుకోవడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాక ప్రస్తుతం ఉన్న బొగ్గు, వాడకం తగ్గించిన కోల్, స్వచ్ఛంద కోల్‌ను వేగంగా, న్యాయంగా తక్కువ చేయాల్సిన సవాల్ ను కూడా ఎదుర్కోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

నేను ఇప్పటికీ బీఆర్ఎస్‌లో ఉన్నా..

–కేసీఆర్‌ను కలిసేది నా వ్యక్తిగత విషయం.
–ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు"
–జూనియర్ ఎమ్మెల్యే..
సీనియర్ సభ్యుడిని దుర్భాషలాడారన్నారు.
–మహిళలను అవమానించేలా చీర, గాజులు గురించి కౌశిక్ మాట్లాడారు
–నోరు జారింది వాస్తవమే...కౌశిక్ రెడ్డి భాషను కేసీఆర్, హరీష్ సమర్థిస్తే తాను సమర్థిస్తా
–తన భాష గురించి మాట్లాడుతోన్న హరీష్.. గతంలో ఐఏఎస్, ఐపీఎస్‌లపై ఆయన మాటలను గుర్తుచేసుకోవాలన్నారు.
–నా ఇంటిపై జెండా ఎగుర వేయటానికి కౌశిన్ ఎవడు?
–శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : "నేను ఇప్పటికీ బీఆర్ఎస్‌లో ఉన్నా.. కేసీఆర్‌ను కలిసేది నా వ్యక్తిగత విషయం. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు'' అంటూ శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూన... జూనియర్ ఎమ్మెల్యే.. సీనియర్ సభ్యుడిని దుర్భాషలాడారన్నారు. తన మాట్లాడటానికి బీఆర్ఎస్‌లో ఎవరూ లేరా అని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏమైనా పదవి ఇచ్చిందా? అని ప్రశ్నించారు.కౌశిక్‌రెడ్డి రౌడీయిజం చేయడం దేనికి అని నిలదీవారు. కౌశిక్‌రెడ్డి గతంలోనూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. మహిళలను అవమానించేలా కౌశిక్‌రెడ్డి మాట్లాడారన్నారు. మహిళలను అవమానించేలా చీర, గాజులు గురించి కౌశిక్ మాట్లాడారని తెలిపారు.

కౌశిక్‌రెడ్డి ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చారని.. తీరు మార్చుకోవాలి అని హితవుపలికారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు కౌశిక్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శలించారు. రెచ్చగొట్టినందునే తాను మాట్లాడాల్సి వచ్చిందన్నారు. "కేసీఆర్ అంటే నాకు గౌరవమే. కేసీఆర్ మమ్మల్ని ఆదరించి.. ఆశీర్వదించారు. కౌశిక్‌రెడ్డి వంటి చీడపురుగులు ఉంటే బీఆర్ఎస్‌కు మచ్చ. కౌశిక్‌రెడ్డి తీరుతో కేసీఆర్ గతంలో చేసిన సేవలకు చెడ్డపేరు. నోరు అదుపులోలేని మనిషిని ఊరు మీదకు వదిలేశారు" అంటూ వ్యాఖ్యలు చేశారు.

నోరు జారింది వాస్తవమే...

కౌశిక్ రెడ్డి భాషను కేసీఆర్, హరీష్ సమర్థిస్తే తాను సమర్థిస్తానని తెలిపారు. తాను నోరు జారింది కూడా వాన్తవమే అని ఎమ్మెల్యే అంగీకరించారు. అక్రమ సంపాదనపై కౌశిక్ చేసిన ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ విసిరారు. కౌశిక్ వలన బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు మచ్చ వస్తోందని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి లాంటి వారి వలనే బీఆర్ఎన్ అధికారాన్ని కోల్పోయిందన్నారు. సమాజంలో సగ భాగమున్న మహిళలను చులకన చేయటం కరెక్టేనా అని కేసీఆర్ చెప్పాలన్నారు. బ్రోకర్, కోవర్టును ఊరు మీదకు వదిలారని విమర్శించారు. అమెరికా నుంచి ఫోన్లో హెచ్చరికలు రావటంతోనే.. ఈరోజు కౌశిక్ తగ్గి మాట్లాడారన్నారు. తన భాష గురించి మాట్లాడుతోన్న హరీష్.. గతంలో ఐఏఎన్, ఐపీఎన్‌లపై ఆయన మాటలను గుర్తుచేసుకోవాలన్నారు."నా ఇంటిపై జెండా ఎగుర వేయటానికి కౌశిన్ ఎవడు? ప్రభుత్వాన్ని డిస్టర్బ్ చేయటానికే కౌశిక్ రెడ్డి ప్రయత్నాలు. నాపై కౌశిక్ రౌడీయిజం చేయాల్సిన అవసరం ఏంటి? కౌశిక్ గత చరిత్ర హీనం. మహిళా గవర్నర్‌ను అవమానించిన చరిత్ర కౌశిక్ ది. చీర, గాజుల గురించి మాట్లాడి తల్లి, చెల్లి, భార్యను అవమానించాడు. ప్రాంతీయ విభేదాలు తీసుకొచ్చి ఇప్పుడు

తప్పించుకుంటున్నాడు. కౌశిక్ మాటలతో ఆంధ్ర వాళ్ళ మనోభావాలు దెబ్బతిన్నాయి. కౌశిక్ రెచ్చగొట్టినందుకే నేను స్పందించాల్సి వచ్చింది. ఈటల రాజేందర్ రెండు చోట్ల పోటీచేయటం వలనే కౌశిక్ రెడ్డి హుజూరాబాద్‌లో గెలిచాడు" అంటూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు.

సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి జనసేన హారతి

–ఆంధ్ర ప్రదేశ్ విశ్వకర్మ జయంతి పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ సెప్టెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);విజయవాడలో సెప్టెంబర్ 17న జరగనున్న విశ్వకర్మ జయంతి జనసేన హారతి కార్యక్రమం వాల్ పోస్టర్లు నీ ఆంధ్రప్రదేశ్ మైనింగ్ మరియు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర తన క్యాంపు కార్యాలయంలో2024 విశ్వకర్మ జలసేన హారతి చైర్మన్గ్ స్వర్ణకార వృత్తిలో కోహినూరు వజ్రం ధనాలకోట శ్రీనివాసరావు వాసు తో కలిసి విశ్వకర్మ జయంతి జలసేవా హారతి2024 చైర్మన్ ధనాలకోట శ్రీనివాసరావు వాసు (వాసు) గార్లు కలిసి ఆవిష్కరించారు. విజయవాడ పున్నమి ఘాట్ లో జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కార్యక్రమాన్ని కొల్లు రవీందర్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు విశ్వకర్మ జల సేవా హారతి వ్యవస్థాపకుడు కర్రి వేణు మాధవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడకి జాతీయ స్థాయిలో ఖ్యాతి తెచ్చిన స్వర్ణ కళాకారుడు ధనాలకోట శ్రీనివాసరావు వాసు అన్నారు. గారిని ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు విశ్వకర్మ జల సేవా హారతి వ్యవస్థాపకుడు కర్రి వేణు మాధవ్ కేంద్రంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రత్యేకంగా విశ్వకర్మ కౌశల్య యోజన పథకాన్ని 21-03-2023 పెట్టే ముందు 12 మంది ప్యానెల్ కమిటీలో ఢిల్లీ లో విజయవాడ నుంచి ఒకరిగా హాజరు ఎర్రకోట మీద జెండా వందనం 2023 ఆగస్టు 15 ప్రధానమంత్రి గారిచే ఆహ్వానం పొందిన ధనాల కోట శ్రీనివాసరావు (వాసు) వారి శ్రీమతి తారకేశ్వరి దంపతులు అలాగే సెప్టెంబర్ 17 2023న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ప్రారంభించిన విశ్వకర్మ కౌసల్య యెజన రకం ప్రారంభోత్సవానికి ప్రత్యేకంగా ఆహ్వానించిన పీఎంఓ కార్యాలయం వీటన్నిటికీ కారణమైన శ్రీ విశ్వకర్మ గోల్డ్ స్మిత్ ప్రైవేట్ లిమిటెడ్ సెంట్రల్ గవర్నమెంట్ క్లస్టర్ నిర్వహణలో నిజాయితీ నిబద్ధత సక్సెస్ చూపించి దక్షిణ భారతదేశంలోనే కాక దేశవాప్తంగా విశ్వకర్మ గోల్డ్ స్మిత్ ప్రైవేట్ లిమిటెడ్ కి ప్రభుత్వం వారిచే అనేక ప్రశంసలు అవార్డులు పొందిన ధనాల కోట శ్రీనివాసరావు వాసు గారిని ఆంధ్రప్రదేశ్ విశ్వకర్మ జయంతి జల సేవా హారతి కార్యక్రమానికి 9వ సంవత్సరం 2024 చైర్మన్ గా ప్రకటించి ఈరోజు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారిచే విశ్వకర్మ జయంతి జల సేవా హారతి పోస్టర్ నీ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ విశ్వకర్మ గోల్డ్ స్మిత్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు టికీ వెంకటేశ్వరరావు కణీతి శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధికార ప్రతినిధి పి సాయికిరణ్ ఆంధ్రప్రదేశ్ బిజెపి విశ్వకర్మ కౌన్సిల్ యోజన కన్వీనర్ కర్రి రాఘవ మరియు పెద్దలు పాల్గొన్నారు

పవర్ లిఫ్టర్ వంశీకి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అభినందనలు

హైదరాబాద్ సెప్టెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇటీవల యూరప్ లోని మాల్టా లో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంఎయన్ షిప్ లో బంగారు పతకం సాధించి, అక్టోబర్ 4 నుండి 13 వరకు సౌత్ ఆఫ్రికాలో జరగబోతున్న కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువజన అభివృద్ధి పర్యాటక క్రీడలు సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి వాణి ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఏ సోనీ బాలాదేవి..... అభినందించారు. ఈ సందర్భ ంగా స్పోర్ట్స్అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించడానికి సమగ్రమైన నూతన క్రీడా విధానం రూపొందిస్తామన్నారు. ఒలంపిక్ క్రీడాంశాలతో పాటు ఇతర క్రీడాంశాలకు కూడా సముచిత ప్రాధాన్యత ఇచ్చే విధంగా మార్గదర్శకత్వాలు రూపొందిస్తామని శివసేన రెడ్డి తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం కు చెందిన మోడెం వంశీ సౌత్ ఆఫ్రికాలోని కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్కు హాజరయ్యేందుకు" లేసినో "ఫౌండేషన్ చైర్మన్ పట్నం అనూష రెడ్డి లక్ష రూపాయల చెక్కును బహూకరించారు

నేడు పెద్దపల్లికి ఉప ముఖ్యమంత్రి.. ఏర్పాట్లను పరిశీలించిన సీపీ, కలెక్టర్

కరీంనగర్, సెప్టెంబర్ 13 :అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి మండలాల్లో పలు సబ్ స్టేషన్ల నిర్మాణానికి భూమిపూజ చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ఉపముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు.

ఈ మేరకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ధర్మారం మండలంలో ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్ ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

రేపటి మా ప్రభుత్వానికి పునాది రాళ్లు : హరీశ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : ఎన్ని రాళ్లు విసురుతావో విసురు.. ఆ రాళ్లే మళ్లీ మా ప్రభుత్వం రావడానికి పునాది రాళ్లుగా మారుతాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాళ్ల దాడులకు భయపడుతారు అనుకుంటున్నావేమో.. పోరాటాలు తమకు కొత్తేం కాదు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కోకాపేట్‌లోని తన నివాసంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

రేవంత్ రెడ్డి నగ్నంగా బయటపడ్డారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు మొట్టికాయకలు వేసింది. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తారా..? లేదంటే సుమోటోగా కేసు టేకాఫ్ చేకాఫ్ చేస్తామని కోర్టు చెప్పింది. దాన్నుంచి దృష్టి మరల్చడానికి కౌశిక్ రెడ్డి మీద దాడి చేయించి కుట్ర చేస్తున్నారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ టాక్టిక్స్ చేస్తుంటారు. ఒక సమస్య నుంచి తప్పించుకునేందుకు కొత్త సమస్యలను సృష్టిస్తారు. ఆరు గ్యారెంటీల అమలు గురించి మాట్లాడితే.. దాన్ని మరిపించేందుకు ఒక డ్రామా చేస్తారు. రుణమాఫీపై పోరాడితే హైడ్రా అని ఒక డ్రామా పెట్టిండు. ఖమ్మం వెళ్లి కాంగ్రెస్ ఫెయిల్యూర్‌ను ఎండగడితే రాళ్ల దాడి చేయించారు. పార్టీ ఫిరాయింపుల మీద హైకోర్టు మొట్టికాయలు వేస్తే పీఏసీ నియామకం చేసి డైవర్షన్ చేసిండు. రైతుబంధు ఎందుకు ఇస్తావలే అని అడిగితే కాళేశ్వరం లీక్ అయిందని డ్రామాలు ఆడుతారు. ఎన్ని డ్రామాలు ఆడినా తెలంగాణ ప్రజలు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధి కడుతారని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

రాళ్లతో దాడులు చేయిస్తే భయపడుతారు అని అనుకుంటున్నావేమో.. మాకేం పోరాటాలు, ఉద్యమాలు కొత్త కాదు.. అరెస్టులు అంతకంటే కొత్తకాదు. 14 ఏండ్లు కొట్లాడి జైలుకు పోయినం, లాఠీ దెబ్బలు తిన్నాం.. పదవులను త్యాగం చేసి రాష్ట్రం సాధించాం. అందుకే తెలంగాణ గురించి బాధ్యతగా ఆలోచిస్తున్నాం. ఎన్ని రాళ్లు విసురుతావో విసురు.. ఆ రాళ్లే మళ్లీ మా ప్రభుత్వం రావడానికి పునాది రాళ్లుగా మారుతాయని హరీశ్‌రావు తెలిపారు.

పదేండ్ల కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఇటీవల 16వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి వస్తే.. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం చాలా బాధ్యతయుతంగా ప్రభుత్వం కంటే బలమైన వాదన వినిపించాం. కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసిన విషయాన్ని ఆర్థిక సంఘానికి వివరించాం. నిధులు కావాలని అడిగాం. కానీ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపించింది. మేం చెప్పినట్టు చెప్పలేకపోయింది. మాకు రాజకీయం ముఖ్యం కాదు.. రాష్ట్రం ముఖ్యం. కాంగ్రెస్ ప్రభుత్వం కంటే బలమైన వాదన వినిపించాం.

కౌశిక్ పై అనర్హత వేటు వేయండి.. స్పీకర్ కు మహిళా నేతలు వినతి..

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : మహిళలను అగౌరవపరిచే విధంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని కోరుతూ కాంగ్రెస్ మహిళా విభాగం నేతలు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ కు నేడు పిర్యాదు చేశారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి ప్రవర్తించారంటూ తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మేరకు నేడు స్పీకర్ ను కలిసి పిర్యాదు పత్రాన్ని అందజేశారు..

అనంతరం మహిళా నేతలు మాట్లాడుతూ.. కౌశిక్ రెడ్డిని వెంటనే డిస్‌క్వాలిఫై చేయకుంటే సమాజంలో మహిళలకు మరింత అవమానం జరిగే ప్రమాదం ఉందని అన్నారు.. కాగా ఇదిలా ఉంటే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలు చీర కట్టుకొని, గాజులు తొడుక్కోవాలంటూ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది - డాక్టర్ లిల్లీ మేరి

సిద్దిపేట సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: గురువులను దైవంగా భావించే సంస్కృతి మనదని, తల్లిదండ్రుల తర్వాత గురువులదే స్థానమని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారంనాడు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటామని, గురువులు పౌరులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. ప్రతి గురువు శిష్యులు తన కన్నా ఉన్నతమైన స్థానంలో ఉండాలని, సమాజంలో గౌరవాన్ని దక్కించుకుంటే అదే తమకు గర్వ కారణంగా భావిస్తామని అంటూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించే అవకాశం ప్రపంచంలో ఒక ఉపాధ్యాయుడికే దక్కుతుందని లిల్లీ మేరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరినీ శాలువాల, మెమెంటోళ్ళతో వైస్ ప్రిన్సిపల్ లిల్లీ మేరి సత్కరించారు

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బ తీయొద్దు : ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బ తీయవద్దని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి జరిపిన నేపథ్యంలో శుక్రవారం తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను వెస్ట్ మారేడ్ పల్లిలోని నివాసంలో ముందస్తు చర్యలలో భాగంగా మారేడ్‌పల్లి సీఐ నోముల వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. తన హెల్త్ బాగోలేదని, డాక్టర్ వద్ద అపాయింట్ మెంట్ ఉన్నదని వెళ్లాలని ఎమ్మెల్యే వివరించినా పోలీసులు వినలేదు.

కారు ఎక్కకుండా అడ్డుకున్నారు. దీంతో ఆయన ఇంట్లోనే ఉండిపోయారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ దాడులు, ప్రతిదాడులు ప్రజాస్వామ్యంలో సరైనవి కావన్నారు. దాడులు చేయడం, రెచ్చగొట్టడం వంటి చర్యలతో ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించ వద్దని పేర్కొన్నారు. సమస్యకు పరిష్కారం చూడకుండా అరెస్ట్ లు, లు తగదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే హైదరాబాద్ నగర ప్రతిష్ట దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.



రెక్క ఆడితే కాని డొక్కాడని చేనేత బ్రతుకులు

– చేనేత కార్మికులను నిరాశ పరుస్తున్న బ్యాంక్ అధికారులు
–వెంటనే ట్రిప్ట్ ఫ్ఫండ్ నుంచి రావాల్సిన డబ్బును రిలీజ్ చేయాలి
–జోగులంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్

జోగులంబ గద్వాల సెప్టెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రెక్క ఆడితే కాని డొక్కాఆ డని చేనేత చేనేత కార్మికులను బ్యాంక్ అధికారులు నిరాశ పరుస్తున్నారని జోగులంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేసారు. చేనేత కార్మికులు ఎంతో కష్టపడి చేనేత కూలీ చేస్తూ చేనేత మగ్గంలను నడుపుకుంటూ జీవితం గడుపుతు వారి జీవనం సాగిస్తున్న చేనేత కార్మికులు, వారి సంపాదనలో కొంత భాగం ట్రిప్టు ఫండ్ ,ఖీఆ. 1. ఖాతాలో జమ చేశారన్నారు. చేనేత కార్మికులు పడుతున్న కష్టాలను గమనించి వారిని ఆదుకోవాలని తలంపుతో ప్రభుత్వం ద్వారా రావలసిన 11 నెలల బకాయిలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెనువెంటనే స్పందించి రాష్ట్ర చేనేత కార్మికులను ఆదుకోవడా నికి ప్రభుత్వ ద్వారా ఉన్న 11 నెలల బకాయిలను రిలీజ్ చేశారు . జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం 4 కోట్ల 75 లక్షల చెక్కును 3200 మంది లబ్ధిదారులకు అందాల్సిన చెక్కును మన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా గద్వాలలో ఉన్న బ్యాంకు అధికారులకు ఈ నెల 2 తేదీన అధికారికంగా పంపిణీ చేశారు. ఆయా బ్యాంకు అధికారులు కార్మికుల ట్రిప్టు ఫండ్ ఖీఆ, 2 ఖాతాలో జమ కావలసిన 11 నెలల బకాయిలను జమ చేసి పూర్తి చేశారు .కానీ చేనేత అధికారు లు మాత్రం చేనేత కార్మికు లకు అందాల్సిన ట్రిప్ట్ ఫ్ఫండ్ నుంచి రావాల్సిన డబ్బును ఇంతవరకు రిలీజ్ చేయకుండా కార్మికులను నిరాశ పరుస్తున్నారని విమర్శించారు. జిల్లా చేనేత అధికారులు ఎందువల్ల చేనేత కార్మికులకు త్రిప్టు ఫండ్ నుంచి వచ్చే డబ్బులను ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారో చేనేత కార్మికులకు తెలియడం లేదు ,జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ మరియు గద్వాల ఎమ్మెల్యే మరియు అలంపూర్ ఎమ్మెల్యే ఈ విషయంపై దృష్టి సారించి కార్మికులకు రావాల్సిన ట్రిప్టు ఫండ్ నుంచి అందాల్సిన జమ రూపాయ లను చేనేత లబ్ధిదారులకు వెంటనే అందేటట్లు చూడాలని తట్టే మహేష్ డిమాండ్ చేసారు.

టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో పోలీస్ కస్టడీకి నందిగం సురేష్

గుంటూరు సెప్టెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో వైసీపీ నేత, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ మంగళగిరి కోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.ప్రస్తుతం గుంటూరు జిల్లాలో రిమాండ్ ఖైదీగా ఉన్న సురేష్‌ను ఈ నెల 15 నుంచి 17 వరకు మధ్యాహ్నం 1 వరకు జైల్లోనే విచారించనున్నారు. 2021 లో మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం దాడులు జరిగాయి. సురేష్.. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.మంగళగిరి గ్రామీణ పీఎస్‌లో సురేష్‌ను విచారించేందుకు కోర్టు అనుమతించింది. ఈ నెల 5వ తేదీన మంగళగిరి రూరల్ పోలీసులు సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన విచారణకు సహకరించకపోవడంతో పోలీసులు మంగళగిరి కోర్టును ఆశ్రయించారు. 8 రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. టీడీపీ ఆఫీసుపై, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలు జోగిరమేశ్‌అవినాశ్ ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఇవాళ(శుక్రవారం) సుప్రీంకోర్టులోవిచారణ జరిపింది. విచారణకు సహకరించాలని జోగిరమేశ్, అవినాశ్‌కు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. తదుపరి ఉత్తర్వుల ఇచ్చే వరకు ఎలాంటి చర్యలు వద్దని సుప్రీం స్పష్టం చేసింది. 48 గంటల్లో పాస్‌పోర్టు సరెండర్ చేయాలని ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని, ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. దర్యాప్తునకు సహకరించపోతే రక్షణ ఉండదని ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిస్ దులియా, జస్టిస్ అమానుల్లా ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.నిందితుల ముందస్తు బెయిల్‌పై నవంబర్ 4న సుప్రీం తేల్చనుంది. ఈ రెండు కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం వైసీపీ నేతలు సుప్రీంను ఆశ్రయించగా... దేవినేని అవినాశ్, జోగి రమేశ్‌లకు ధర్మాసనం మధ్యంతర రక్షణ కల్పించింది. తదుపరి విచారణ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పేర్కొంది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలకు అదనపు స్కూల్ బస్ కేటాయించాలి

విద్యార్థుల తల్లి తండ్రుల పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంబించిన మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి.

కరీంనగర్, సెప్టెంబర్ 13 : (నేటినిజం ప్రతినిధి) రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల కు నిత్యం 17 గ్రామాల నుండి 350 బాలికలు 100 బాలురు మొత్తం 450 మంది డే స్కాలర్స్ గా వస్తున్నారని వీరికి రెండు బస్ లు మాత్రమే ఉన్నందున ఒక్కో బస్సు రెండు ట్రిప్పు లు వేయవలసి రావడం తో మొట్టమొదటి గ్రామ విద్యార్థి ఉదయం 7 గంటలకు బస్ లో బయలు దేరితే చిట్ట చివరి గ్రామానికి బస్సు సాయంత్రం 7 గంటలకు చేరుతుందని విద్యార్థుల ఇబ్బందులు దృష్టి లో ఉంచుకుని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని అదనపు బస్ మంజూరు చేయించాలని చొప్పదండి తాజా మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో విద్యార్థుల తల్లి తండ్రులు ముఖ్యమంత్రి, రవాణా మంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు రాసిన పదహారు వందల విజ్ఞాపన ఉత్తరాలను పోస్ట్ బాక్స్ లో వేస్తూ పోస్ట్ బాక్స్ ఉద్యమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడు కోసుల దూరంలో ఉన్న ఆదర్శ పాఠశాలకు వెళ్ళడానికి మూడు గంటల సమయం పట్టడం బాధాకరమనిభారత, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఏ దేశం లో కూడా పాఠశాల విద్యార్థులు ఇంటి నుండి బడి కి చేరడానికి మూడు గంటలు ప్రయాణించడం లేదనిరుక్మాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఇడుములను ప్రభుత్వం పట్టించకోవాలన్నారు.ఆదర్శ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం దళిత బహుజనులైతే అందులో 80% బాలికలని బడుగు బలహీన వర్గాల విద్యను, బాలికా విద్యను ప్రోత్సహించవలసిన

ప్రభుత్వం బడికి వెళ్ళే విద్యార్థుల కుబస్ కేటాయించకుండా వారి విద్యకుమోకాలడ్డటం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ తీరు వలన అనేక మంది విద్యార్థిని విద్యార్థులు వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలలకు కళాశాలలకు వెళ్తున్నారని అదనపు బస్ కేటాయించి రుక్మాపూర్ మోడల్ స్కూల్ ను నిజమైన ఆదర్శ పాఠశాలగా నిలపాలని ముఖ్యమంత్రి కి, రవాణా మంత్రికి, జిల్లా కలెక్టర్ కు స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉడుత రమేష్ జెరిపోతుల లక్ష్మి, సందనవేణి కొమురయ్య, నీలి లక్ష్మణ్, నీలి మల్లయ్య, బసరవేని తిరుపతి, దీకొండ లచ్చయ్య, గసిగంటి రవి, యామ గంగయ్య, తీగల పరమేష్ ఎరుకల తిరుపతి గౌడ్, ముంజాల అశోక్, బోనగిరి శ్రీనివాస్, మామిడి కనకయ్య దుర్మట్ల గంగరాజు, గుండె వెంకటేష్ ,బొగ్గట్ల ముని తదితరులు పాల్గొన్నారు

రైతులకు అండగా నిలిచిన బీఆరెస్ నేత వాసాల శ్రీనివాస్

–కోతుల బెడద తలెత్తకుండా చర్యలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 13 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ

అర్బన్ మండలం నాంపల్లి చెరువు, గుట్ట ప్రాంతాలలో గత కొద్ది కాలం నుండి కోతులు ప్రజలపై దాడి చేస్తుండడంతో, గ్రామస్తులు టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ వాసాల శ్రీనివాస్ కు సమస్యను వివరించారు. దీంతో వాసాల శ్రీనివాస్ స్పందించి శుక్రవారం జెసిపితో గుట్ట, చెరువు పరిసర ప్రాంతాలలో గుబురుగా ఉన్న చెట్లను తొలగించి, మొరం పోసి చదును చేయించారు. కోతుల బెడద నుండి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వాలంబన, స్వయం ఉపాధి కోసం ఖాకె తైబా ట్రస్ట్ సేవలు అభినందనీయం

–సాలేహ్ నగర్ లో ఖాకే తైబ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా టైలరింగ్ సెంటర్ ను ప్రారంభించిన మేయర్ సునీల్ రావు

కరీంనగర్, సెప్టెంబర్ 13 : (నేటినిజం ప్రతినిధి) మహిళల ఆర్థిక స్వలంబన కోసం స్వయం ఉపాధి నిమిత్తం టైలరింగ్ సెంటర్లు దోహదపడతాయని, మహిళలకు ఆర్థిక చేకూర్పు కోసం ఖాకే తైబ ట్రస్ట్ మిస్రీ గంజ్ హైదరాబాద్ వారు చేస్తున్న అనూపమాన కృషి, అవిశ్రాంత సేవలు అభినందనీయమని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శుక్రవారం నగరంలోని 18వ డివిజన్ సాలెహ్ నగర్లో ఖాకే తైబ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టైలరింగ్ సెంటర్ ను, నూతన భవన సముదాయాన్ని మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ సుదగోని మాధవి–కృష్ణ గౌడ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ట్రస్ట్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ సయ్యద్ అజ్మతుల్లా లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ మానవత్వమే అభిమతంగా ఖాకే తైబ ట్రస్ట్ చేస్తున్న సేవలు చిరస్మరణీయమనీ కొనియాడారు. టైలరింగ్ సెంటర్ కోసం భూమిని విరాళంగా అందించిన షేఖాన్ వారసులు అబూ బకర్ ఖాలీద్, సాలం భాయి ల సహకారం హర్షణీయమన్నారు. మానకొండూర్ లో పేద విద్యార్థుల కోసం జేఆర్ మోడల్ స్కూల్ పేరిట పేద పిల్లల కోసం స్కూల్ నెలకొల్పి, ఉచితంగా విద్య ను అందిస్తూ.. హాస్టల్ వసతి కల్పించడం వారి ఉదార మనస్తత్వానికి, సేవలకు నిదర్శనమన్నారు. కరీంనగర్ నగరంలో పలు చోట్ల ఖాకే తైబ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు పని కల్పించాలనే ఉద్దేశంతో టైలరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, టైలరింగ్ పని నేర్పించి, ఉపాధి కల్పించడం గొప్ప హర్షించదగ్గ పరిణామమన్నారు. కుల, మతలకతీతంగా ఖాకే తైబ ట్రస్ట్ మోడల్ టైలరింగ్ సెంటర్ లో వసతులు, సౌకర్యాలు చూస్తే సంతోషంగా ఉందన్నారు. ఖాకే తైబ ట్రస్ట్ కు అండగా ఉంటామని, భవిష్యత్ లో సెంటర్ విస్తరణకు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిధుల మంజూరు, తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ మాధవి, ఎంఐఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ విజ్ఞప్తి మేరకు మహిళలకు పీస్ వర్క్ కు ఐదు రూపాయలను పెంచిన మెటీరియల్ సప్లయర్ వీరేశంను అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మహిళలు మేయర్ సునీల్ రావుకు, కార్పొరేటర్లకు, ఎంఐఎం నగర అధ్యక్షుడికి శాలువాలు కప్పి ఆత్మీయంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా, 18వ డివిజన్ కార్పొరేటర్ సుదగోని మాధవి కృష్ణ గౌడ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, కార్పొరేటర్లు ఎదుల్ల రాజశేఖర్, సయ్యద్ బర్కత్ అలీ, శర్ఫుద్దీన్, అలిబాబా, నక్క కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మైనార్టీ నేత సయ్యద్ మాజిద్, సెంటర్ ఇంచార్జి నజీబ్ అహ్మద్, స్థానికులు అహ్మద్, సాధిక్, అసిఫ్, ఫసి, ఇమ్రాన్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్ షిప్ కప్ ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్, సెప్టెంబర్ 13 : (నేటినిజం ప్రతినిధి) ఈ నెల 14,15వ తేదీలలో స్థానిక అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో జరగనున్న ఓపెన్ కరాటే గ్రాండ్ ఛాంపియన్ షిప్ కప్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజర్ ప్రసన్న కృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. సుమారు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 1000 నుండి 1500 మంది క్రీడాకారులు పాల్గొనున్న ఈ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని బండి సంజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ,బీజేపి కరీంనగర్ ఇంచార్జి దుబాల శ్రీనివాస్,చైర్మన్ వసంత్ కుమార్, స్థానిక నాయకులు మంతెన కిరణ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజి రెడ్డి, మాదుగుల ప్రవీణ్ లు పాల్గొన్నారు.

బతికే ఉన్న బిన్ లాడెన్ కొడుకు.. మళ్లీ ఊపిరి పోసుకుంటున్న అల్ ఖైదా!

న్యూస్ డిల్లీ సెప్టెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్),: బిన్ లాడెన్ మరణంతో కనుమరుగైందని అంతా భావిస్తున్న ఉగ్ర సంస్థ అల్ ఖైదా మళ్లీ బుసలు కొడుతోందా? లాడెన్ కుమారుడు హమ్జా లాడెన్ నేతృత్వంలో పాశ్చాత్య ప్రపంచాన్ని మరోసారి టార్గెట్ చేయనుందా? అంటే అవుననే అంటోంది అంతర్జాతీయ మీడియా. ఉగ్ర ప్రపంచపు రాకుమారుడిగా పేరు పడ్డ హమ్జా బిన్ లాడెన్ 2019లో అమెరికా దాడుల్లో మరణించాడని ఇప్పటివరకూ అంతా భావించారు. కానీ హమ్జా సజీవంగా ఉండటమే కాకుండా అఫ్ఘానిస్థాన్‌లో తలదాచుకున్నాడని, అల్ ఖైదాకు మళ్లీ కొత్త జవసత్వాలనిస్తూ పాశ్చాత్య ప్రపంచాన్ని టార్గెట్ చేసుకునేందుకు సిద్ధమయ్యాడన్న వార్త ప్రస్తుతం కలకలం రేపుతోంది.అమెరికా సేనలు తరలిపోయాక అఫ్ఘానిస్థాన్‌ను తాలిబన్లు హస్తగతం చేసుకున్న విషయం తెలిసిందే. మత ఛాందసవాదంతో ఒకప్పుడు స్థానిక ప్రజలకు నరకం చూపించిన తాలిబన్లు తాము ప్రస్తుతం మారిపోయామని ప్రపంచానికి నచ్చ చెప్పేప్రయత్నం చేస్తున్నారు. తమ దేశంతో దౌత్య సంబంధాలు పునరుద్ధరించాలంటూ భారత్ సహా అనేక దేశాలను అభ్యర్థిస్తున్నారు. మరోవైపు, తాలిబన్లకు పాకిస్థాన్ పూర్తి మద్దతునిస్తూ అంతర్జాతీయ సమాజం మనసు మార్చే ప్రయత్నం చేస్తోంది. అయితే, తాలిబన్ల ఆధీనంలోని ఆఫ్ఘనిస్థాన్ ఉగ్ర మూకల అడ్డాగా మారిందని అంతర్జాతీయ మీడియా ఇప్పటికే పలు మార్లు హెచ్చరించింది. అల్ ఖైదా, పాక్‌కు చెందిన టీపీపీ ఉగ్రవాదులు కూడా అక్కడ ఆశ్రయం పొందుతున్నారని చెబుతోంది. ఈ నేపథ్యంలో బిన్ లాడెన్ కుమారుడు కూడా బతికే ఉన్నాడన్న వార్త పెను కలకలానికి దారి తీసింది.

మీడియా కథనాల ప్రకారం, హమ్జా బిన్ లాడెన్ ప్రస్తుతం దారా అబ్దుల్లా ఖేల్ జిల్లాలో తలదాచుకున్నాడు. సుమారు 450 మంది పాకిస్థానీ, అరబ్బు ఉగ్రవాదులు అతడికి కావలా కాస్తున్నారు. బిన్ లాడెన్ మరణం తరువాత చెల్లాచెదురై పోయిన అల్ ఖైదా ఉగ్రవాదులు హమ్జా నేతృత్వంలో మళ్లీ ఏకీకృతం అవుతున్నారట. బిన్ లాడెన్ అనంతరం అల్ ఖైదా పగ్గాలు అయమన్ అల్ జవహరీ చేతికి వెళ్లాయి. అప్పట్లో హమ్జా అయమన్‌తో కూడా కలిసి పనిచేశాడట.అయితే, 2019లో అమెరికా మైనానిక దాడుల్లో హమ్జా మరణించినట్టు వార్తలు వెలువడ్డా దాన్ని నిఘా వర్గాలు ఖండించినట్టు అంతర్జాతీయ మీడియా చెబుతోంది. అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ల వ్యతిరేక కూటమని నేషనల్ మొబిలైజేషన్ ఫ్రంట్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హమ్జాను అమెరికా గతంలోనే గ్లోబల్ టెర్రరిస్టుగా ప్రకటించింది. అతడు ఇరాన్‌లో గృహనిర్బంధంలో ఉన్నట్టు కూడా గతంలో వార్తలు వెలువడ్డాయి. హమ్జా సౌదీ అరేబియాలోని జెద్దాలో జన్మించాడు. ఆ తరువాత కొన్నేళ్ల పాటు తల్లితో కలిసి ఇరాన్‌లో నివసించాడు. ఇక పాకిస్థాన్‌లో తలదాచుకున్న బిన్ లాడెన్‌ను 2011లో అమెరికా ప్రత్యేక సైనిక దళాలు మట్టుపెట్టిన విషయం తెలిసిందే.

మల్టీ లెవల్ పార్కింగ్.. కేబీఆర్ పార్కు

–జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో 14 అంశాలకు ఆమోదం

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు గాను పార్కు ఎంట్రీ గేట్ వన్ వద్ద మల్టీ లెవల్ స్మార్ట్ కార్ అండ్ మోటార్ సైకిల్ పార్కింగ్‌ను అభివృద్ధి చేయనున్నారు.

ఈ మేరకు మల్టీ లెవల్ కారు పార్కింగ్ కేంద్ర నిర్మాణం, 10 ఏండ్ల ఎక్స్టువకు బిడ్డర్ అయిన నవ నిర్మాణ్ అసోసియేషన్ సంస్థకు లెటర్ ఆఫ్ అవార్డు ఇచ్చేం దుకు గాను రాటిఫికేషన్‌కు జీహెచ్ ఎంసీ కమిషనర్‌కు రికమండ్ చేస్తూ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.

వీటితో పాటు వివిధ వాట్స్‌లలో 15,500 కొత్త ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు కొనుగోలు చేసేందుకు రూ.2.98 కోట్లకు పరిపాలన అనుమతితో షార్ట్ టెండర్ పిలిచేందుకు కమిటీ ఆమోదించింది.

సీఎస్ఆర్ పద్ధతిలో చెరువుల అభివృద్ధికి, చెరువులలో దోమల నివారణకు డ్రోన్ల ద్వారా స్ప్రే చేసేందుకు ముందుకు వచ్చే వారిని గుర్తించాలని మేయర్ అధికారులకు సూచించారు.

గురువారం జీహెచ్ ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన 5వ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది.

కమిటీ సమావేశంలో 14 అంశాలకు సభ్యులు ఆమోదించినట్లు ఆమె తెలిపారు.

జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న 90 మంది కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు/కమ్యూనిటీ ఆర్గనైజర్ల పే స్కేల్‌ను ప్రభుత్వ ఉత్తర్వుప్రకారం, జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ పెంపు ప్రతిపాదనలను కమిటీ ఆమోదించింది. బండ్లగూడ జంక్షన్ నుంచి ఎర్రకుంట జంక్షన్ వరకు 100 అడుగుల రహదారి విస్తరణ అభివృద్ధికి ఎస్ఆర్‌డీపీ కింద రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టే రోడ్డుకి 44 ఆస్తుల సేకరణ, షేక్‌పేట మండల పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నం.14లో యాక్సెస్ రోడ్డు కేటాయింపునకు హైకోర్టు ఆదేశాల మేరకు డాక్టర్ టి.సురేఖ, ఏ.విజయలక్ష్మిలకు చెందిన ప్లాట్లకు 70.04 చదరపు గజాల స్థలానికి మార్కెట్ విలువ చదరపు గజానికి ఒక లక్ష రూపాయల చొప్పున చెల్లింపుపై ఎన్వోసీ జారీ చేసేందుకు కమిటీ ఆమోదం తెలిపింది.

హఫీజ్‌పేటలోని కైదమ్మ కుంటను సీఎస్ఆర్ కింద పునరుద్ధరించుటకు మల్లిగావడ్ ఫౌండేషన్ వారితో ఆరు నెలల కాలానికి ఎంఓయూ, సికింద్రాబాద్ సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్ల మధ్య బాక్స్ పుషింగ్ పద్ధతిలో కొత్త వంతెన నిర్మాణానికి రూ.19.74 కోట్లకు పరిపాలన అనుమతులు, లోతు కుంట రైల్వే బ్రిడ్జి నుంచి అల్వాల్ ఆర్వోబీ తెలుగు తల్లి విగ్రహం వద్ద జీహెచ్ఎంసీ పరిధి వరకు 60 మీటర్ల ప్రతిపాదిత రోడ్డు వెడల్పునకు ప్రభావితమయ్యే 107 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదించింది.

దృఢ సంకల్పంతో పని చేయండి.. సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, సెప్టెంబర్ 13 :వచ్చే వారం జరిగే గణేశ్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులకు సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లపై జోన్ల వారీగా వరుస సమీక్షలు నిర్వహిస్తూ.. దృఢ సంకల్పంతో పనిచేయండి.. మీ వెంట నేనున్నాను.. అంటూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సిబ్బందికి భరోసా ఇస్తున్నారు.

గురువారం సౌత్ ఈస్ట్, ఈస్ట్‌జోన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ రెండు జోన్లలో అత్యంత సున్నితమైన ప్రాంతాలు ఉన్నాయని అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులు ఒత్తిడి లేకుండా ధైర్యంగా, స్వేచ్ఛగా పనిచేయాలని సూచించారు. కమ్యూనల్ రౌడీలు, ఇతర సంఘ విద్రోహ శక్తులపై నిఘా పెంచాలని, మత సామరస్యానికి భంగం కలిగించే వారికి కౌన్సెలింగ్ నిర్వహించి బైండోవర్ చేయాలని ఆదేశించారు. దృఢ సంకల్పంతో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే విధంగా మానసికంగా సిద్ధంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు.

ఈ ప్రయత్నంలో ఎలాంటి అవరోధాలు ఎదురైనా మీ వెంట నేనుంటానని పోలీస్ కమిషనర్ సిబ్బందికి భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన పలు ఘటనలపై స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఉన్నతాధికారులకు వివరించారు. గణేశ్ విగ్రహాల ఊరేగింపు సజావుగా సాగేందుకు క్షేత్ర స్థాయిలో గుర్తించిన ఇబ్బందులను సీపీ దృష్టికి తీసుకెళ్లారు. విగ్రహాల ఎత్తుకు తగ్గట్టుగా నిర్దేశిత మార్గాల్లో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లాలని ట్రాఫిక్ అధికారులకు సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ సుభాష్, ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, ట్రాఫిక్ డీసీపీ ఎన్.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

18న ఏపీ కేబినెట్ సమావేశం.. ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు

అమరావతి, సెప్టెంబర్ 13 :ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ సమావేశం ఈనెల 18న జరుగనుంది . ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగే సమావేశానికి అన్ని శాఖల అధికారులు ప్రతిపాదనలు పంపాలని జీఏడీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ఆదివారం సాయంత్రంలోగా అన్ని వివరాలతో కూడిన ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

18న ఉదయం 11 గంటలకు ఏపీ సచివాలయంలో ఈ సమావేశం జరుగనుంది. ఇటీవల ఏపీలో సంబవించిన వరదలు, భారీ వర్షాలకు జరిగిన నష్టంపై చర్చ, బాధితులకు పరిహారంతో పాటు మరికొన్ని పథకాలపై సుదీర్ఘంగా చర్చింది నిర్ణయం తీసుకోనున్నారు.

కమలాకర లలిత కళాభారతి
లైనెస్ క్లబ్ ఆఫ్ సంస్కృతి
సాంఘిక, సాహిత్య - సాంస్కృతిక - ఆధ్యాత్మిక సేవా సంస్థ
రిజిష్టర్డు నెం.511/90
గోకులే నగర్, రామంతాపూర్, హైదరాబాదు-500013
ఫోన్ : 7675955208, 8309281780
ఆహ్వానము
భారత రత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి
జయంతి (ఉపాధ్యాయ దినోత్సవం) పురస్కరించుకొని
ప్రముఖ ఉపాధ్యాయులకు పురస్కార ప్రదానోత్సవం
తేది: 15-09-2024, ఆదివారం, ఉ. 10.00 గం.ల నుండి
వేదిక: శ్రీ కృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాదు
ముఖ్య అతిథి : "మధురభారతి" ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి గారు, హైదరాబాదు
సభాధ్యక్షులు : ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి గారు విశ్రాంతాచార్యులు, ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైదరాబాదు
విశిష్ట అతిథి ప్రధానవక్త : డా. వేడ్లూరి ఆంజనేయరాజు గారు విశ్రాంత ఉపన్యాసకులు
గౌరవ అతిథి : శ్రీమతి తూములూరి ప్రమోదాంబిక గారు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త
ఆత్మీయ అతిథి : శ్రీమతి శైలజామిత్ర ప్రముఖ సాహితీవేత్త
సభానుసంధానం : శ్రీ మడిపల్లి దక్షిణామూర్తి గారు ప్రముఖ వ్యాఖ్యాత
అందరూ ఆహ్వానితులే
లైనెస్ జి.కృష్ణవేణి కార్యదర్శి | లైనెస్ లలితాపరమేశ్వరి క్లబ్ అధ్యక్షురాలు | లైనెస్ భారతి కమలాకర్ వ్యవస్థాపక అధ్యక్షురాలు మరియు సభ్యులు

కవుల కచ్చేరు
తేది: 14.09.2024 శనివారం
సమయం: సాయంత్రం 6గం.లకు
వేదిక: గూగుల్ మీట్
అంశం
తెలంగాణ బహుజన సాహిత్యం - స్వయం ప్రతిపత్తి
వక్త: డా.జిలుకర శ్రీనివాస్
విమర్శకులు, కవి, కథకులు
సభాధ్యక్షత
స్కైబాబ
సమన్వయం
డా.పసునూరి రవీందర్
నిర్వహణ
బహుజన రైటర్స్ ఫోరమ్
లింక్: meet.google.com/ume-aryg-arg
ఉపన్యాసం అనంతరం చర్చ, కవి సమ్మేళనం ఉంటాయి

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas.
**RNI No.52865/93